

నవతెలంగాణ

1 హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
ఆదివారం 12 ఫిబ్రవరి 2023

బాధిత కుటుంబానికి ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని వసంతపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇటికాల పాపారావు తండ్రి రాజేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందాడు. శనివారం బాధిత కుటుంబాన్ని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి సందర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ రామశెట్టి లతా లక్ష్మారెడ్డి, స్థానిక సర్పంచ్ ముక్కెర అనూష ప్రేమ్ సాగర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవనాడి మల్లాజి, మాజీ ఎంపిటిసి కోసరి గోపాల్, ఉపసర్పంచ్ మహేందర్, నాయకులు మస్తాన్, బాపూరావు, రాజు, దేవేంద్ర చారి పాల్గొన్నారు.

రాపోలును కలిసిన ఆలయ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట మండలం మడికొండ నందు గల చారిత్రక మేట్టుగుట్టపై దక్షిణకాశీ హరిహర క్షేత్రంగా విరాజిల్లుతున్న మెట్టురామలింగేశ్వర స్వామిదేవాలయం నందు నిర్వహించే మహాశి వరాత్రి ఉత్సవాల సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనందభాస్కర్‌ను ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెట్టుగుట్ట చైర్మన్ దువ్వ నవీన్, డివిజన్ అధ్యక్షుడు బొల్లికొండ వినోద్‌కుమార్, మెట్టుగుట్ట డైరెక్టర్ నార్లగిరి కుమారస్వామి, సిబ్బంది రణధీర్, బిఆర్ఎస్ యూత్ నాయకులు హరీష్, అక్షయ్, సాయి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట మండలం మడికొండ నందుగల రెడ్డి సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్ లో సంక్షేమ సంఘం డైరీ ఆవిష్కరణ, సర్వసభ్య సమావేశం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మాదిరెడ్డి రవీందర్‌రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతి, మాజీ శాసన మండల సభ్యులు మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరై డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ సంక్షేమ సంఘం పాటిష్ట పరుస్తూ ఆర్థికంగా పటిష్టంగా తయారై ప్రస్తుతం వడ్డేపల్లి లో నిర్వహిస్తున్న ఉచిత హాస్టల్ వసతిని ఎక్కువ మందిని పెంచేవిధంగా కృషి చేయాలన్నారు. పూర్వ శాసనమండలి సభ్యులు మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూతక్కువ సమయంలో అన్ని వసతులతో కమ్యూనిటీ హాల్ నిర్మించడంలో సహకరించిన ప్రతి ఒక్కరిని అభినందించడం జరుగుతుందని సంఘం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం సహ కార్యదర్శి చందుపట్ల సత్యనారాయణరెడ్డి, కోశాధికారి చాడ సునీల్‌రెడ్డి, కార్పొరేటర్ చాడ స్వాతి, పూర్వ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, కొండపల్లి సుధాకర్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ముద్దసాని పద్మనాభా రెడ్డి, కుందూరు కరుణాకర్ రెడ్డి, లెక్కల రజనీ కాంత్ రెడ్డి, కటంగూరు రాంగోపాల్ రెడ్డి, వెంకట మల్లా రెడ్డి, దుబ్బాక హేమ, జనార్దన్ రెడ్డి, కోమాండ్ల రాంరెడ్డి, కుందూరు రమేష్ రెడ్డి, కట్కూరి దేవేందర్ రెడ్డి, దొంతి రవీందర్ రెడ్డి, ఇనుగాల శ్రీధర్‌రెడ్డి, సీతారాంరెడ్డి, కన్నా రెడ్డి, అమరేందర్ రెడ్డి, కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్ చందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆటల పోటీలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

న్యూ లయోలా హైస్కూల్ కుమారిపల్లిలో 40వ స్కూల్ వార్షికోత్సవాల సందర్భంగా విద్యార్థులకి స్పోర్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, స్కూల్ కరెస్పాండంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్ పారంభించారు. మార్చి 4న అంబెడ్కర్ భవన్ లో వార్షికోత్సవాలు నిర్వహిస్తునామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేశ ప్రజలందరూ సమానులే

నవతెలంగాణ-కాజీపేట



భారతదేశంలోని ప్రాంతాలు, మతాలు, భాషలు వేరైన భారతీయులందరూ ఒకటేనని కాజీపేట ఎలక్ట్రికల్ లోకో షెడ్ డిఈఈ ప్రశాంత కృష్ణసాయి అన్నారు. దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 2వ దశ ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా కాజీపేట రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ కమిటి ఆధ్వర్యంలో యూనిటీ రన్ కార్యక్రమం శనివారం కాజీపేట రైల్వే స్టేషన్ నుండిఎలక్ట్రికల్ లోకోషెడ్డు వరకు నిర్వహించరు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎలక్ట్రికల్ లోకో షెడ్ డిఈఈ ప్రశాంత కష్ణ సాయి హాజరై జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని ప్రాంతాలు, మతాలు, భాషలు వేరైనా భారతీయులంతా ఒకటే అని భారతదేశ అభివృద్ధి కోసం భారతీయులంతా పాటుపడాలని, భారతీయుల ఐక్యతచాటిచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ అధ్యక్షుడు కాలువ శ్రీనివాస్, ఈఎల్ఎస్ ఎస్సిసి లు శ్రీనివాస్, బాపురెడ్డి, సతీష్ కుమార్, శ్రీనివాస్‌రావు, అన్సారీ, రాకేశ్ కుమార్, చంద్ర కుమార్, చీఫ్ ఫార్మాసిస్ట్ చింతా తిరుపతి, ప్రవీణ్, రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ కమిటి సెక్రటరీ దేవులపల్లిరాఘవేందర్, జాయింట్ సెక్రటరీ రాజయ్య, ట్రెజరర్ రాజేశ్వరరావు, సభ్యులు రవి కిరణ్, ధరావత్ రఘు, మాదవ రావు, ప్రశాంత్, రిట్మెర్డ్ రైల్వే ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఒగ్గు పూజారి మృతి

విద్యుత్ స్తంభం షాక్ వస్తుందని చెప్పినా అధికారుల నిర్లక్ష్యం

నవతెలంగాణ-ఐనవోలు



జిల్లాలో ప్రముఖ దేవస్థానమైన ఐనవోలు శ్రీ మల్లిఖార్జున దేవస్థానంలో ఒగ్గు పూజారిగా విధులు నిర్వహిస్తున్న మజ్జిగ వెంకటనర్సు (59) గురువారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన వెంకటనర్సు దేవాలయంలోని ప్రహారి పక్కనే ఉన్న ఇనుప స్తంభం పక్కన నిలబడి ఆయన ఒక్కసారిగా కుప్పకూలాడు. దీంతో అక్కడే ఉన్న తోటి పూజారులు ఆలయ సిబ్బంది హుటాహుటిన ఎంజీఎంకు తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిసింది. అయితే ఆలయ ప్రాంగణంలో ఉన్న ఇనుపస్తంభానికి చుట్టిఉన్న విద్యుత్ వైర్‌ఫెయిల్ ఉండడం కారణంగా స్తంభంను తాకడంతో మతి వెంకటనర్సు చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై విచారణకై మృతుని కుమారుడు మజ్జిగ జయపాల్ స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాధు చేశారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి శనివారం మృతదేహాన్ని పోస్టుమార్టంనిమిత్తం ఎంజీఎం తరలించారు.

విద్యుత్ స్తంభం షాక్ వస్తుందని చెప్పినా అధికారుల నిర్లక్ష్యం

ఆలయ ప్రాంగణంలో ఉన్న ఇనుప స్థంభానికి ఉన్న విద్యుత్ ఫేయిల్ అవ్వడంతో స్తంభానికి, దానికి అనుకునిఉన్న ఇనుప కంచెకు షాక్ వస్తుందని సమస్యను పరిష్కరించాలని సిబ్బంది పలుమార్లు ఆలయ అధికారులకు చెప్పినప్పటికి పట్టించుకోకుండా ఉండడంతోనే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ప్రమాదం జరిగిన తర్వాత గురువారం రాత్రే సరిచేసినట్లు స్థానిక ప్రజలు చెప్పుకుంటున్నారు.

కంటి వెలుగు ఇంటికి వెలుగు

నవతెలంగాణ-పర్వతగిరి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ఇంటికి వెలుగులా దోహదపడుతుందని భట్టు తండా 2 సర్పంచ్ భట్టు అమ్మి నాయక్ అన్నారు. గ్రామంలో కంటి వెలుగు పరీక్షా శిబిరాన్ని ఆమె ప్రారంభించి ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అసావత్ సరోజ,పంచాయతీ కార్యదర్శి చైతన్య, వార్డు సభ్యులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్రికెట్ ప్రీమియర్ లీగ్

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో అరూరిగట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న కేసీఆర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ జట్లు హోరాహోరీగా తలపడుతున్నాయి.శనివారం మోత్య తండా పర్వతగిరి జట్ల మధ్య జరిగే మ్యాచ్ కు సొసైటీ చైర్మన్ మనోజ్‌కుమార్ టాస్‌వేసి క్రీడా కారులకను పరిచయం చేసుకొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బానోత్ వెంకన్ననాయక్, రాపాక నాగయ్య, నాయకులు బొట్లమధు, బూర శ్యాం చింతల శ్రీనివాస్, దబ్బేట నరేష్, క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రాజుపల్లి గ్రామ అధ్యక్షునిగా మధుకర్‌రావు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని రాజుపల్లి బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సిద్దూరి మధుకర్‌రావును స్థానిక సర్పంచ్ గజ్జెల లావణ్య రాజు గ్రామ నాయకుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ మేరకు శనివారం హనుమకొండ జడ్పీ క్యాంపు కార్యాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతిని మర్యాదపూర్వకంగా కలవగా మధుకర్‌రావును ఆమె అభినందించి శాలువాతో సత్కరించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీపటిష్టతకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, జనరల్ సెక్రెటరీ మహేందర్, వార్డు సభ్యులు రా జు, తిరుపతిరావు, కుమార్, రాజేశ్వరరావు,రాజు, ఐలోని, మాధవరావు, నాగరాజు పాల్గొన్నారు.

రాబంధుల్లా దోచుకుంటున్న కేసీఆర్ కుటుంబం

రానున్న ఎన్నికల్లో అధర్మారెడ్డికి గుణపాఠం తప్పదు : ఇంచార్జి ఇనుగాల

కాంగ్రెస్‌తోనే ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు : మాజీ ఎంపీ రాజయ్య

పరకాలలో హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రారంభం



నవతెలంగాణ-ఆత్మకూర్

రాష్ట్రాన్ని రాబందుల్లా పిక్కుతింటున్న కల్వకుంట్ల కుటుంబాన్ని బొంద పెడితేనే తెలంగాణ రాష్ట్రానికి విముక్తి లభిస్తుంది.రాష్ట్రంలో సంక్షేమ పాలన రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్చార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి పిలుపునిచ్చారు.శనివారం హన్మకొండ నుండి నేరుగా ఆత్మకూర్ మండలం అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మలకు దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు కటాక్షపూర్ గ్రామం నుండి హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర ప్రారంభించారు. ఇంచార్జ్ ఇనగాల వెంకట్రాంరెడ్డి మాజీఎంపీ సిరిసిల్ల రాజయ్య గడప గడపకు తిరుగుతూ వరంగల్ డిక్లరేషన్ వివరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇనగాల మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి కాంట్రాక్టులపై ఉన్న ప్రేమ అభివృద్ధిపై లేదని బినామీలతో ప్రభుత్వ భూములను, గుట్టాలను కొల్లగొడుతు నాణ్యత లేని పనులతో అధికారులను భయభ్రాంతులకు చేస్తూ కోట్లాదిరూపాయల ప్రజల సొమ్మును దోచుకుంటున్న అధర్మారెడ్డికి రానున్న ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ సంక్షేమ పాలన కాంగ్రెస్తోనే సాధ్యమని రైతులకు 2 లక్షల రుణమాఫీ, విద్యార్దులకు ఫీజురీయింబర్స్‌మెంట్ నిరుపేదలకు ఆరోగ్యశ్రీపథకం, నిరుపేదలందరికి అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందాలంటే రాష్ట్రంలో కేసీఆర్‌పాలన అంతమై కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలని రాజయ్య పిలుపునిచ్చారు.

ఎన్నికల్లో టి ఆర్ఎస్ నాయకులు ఇచ్చే డబ్బులు చూసి మోసపోకుండా నిఖార్సుగా నిలబడి మాట్లాడినప్పుడే కేసీఆర్ దుర్మార్గపు పాలన అంతమవుతుందని.అందుకోసం ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికులై పోరాడాలని రాజయ్య పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, జిల్లా నాయకులు పర్వతగిరి రాజు, ఎంపీపీ సౌజన్య,ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు,గీసుగొండ అధ్యక్షులు శ్రీనివాస్, పరకాల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రజనీకర్ రెడ్డి,చౌళ్లపెల్లి సర్పంచ్ కంచ రవికుమార్,ఓబీసీ నియోజకవర్గ కోఆర్డినేటర్ భయ్యా తిరుపతి, బోరిగం స్వామి, ముద్దం సాంబయ్య, కృష్ణ, మాదాసి ఏలీయా,తనుగుల సందీప్,రుద్ర ప్రసాద్ ఉడుత రాజేందర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మణికంఠ, మండలాల, గ్రామ శాఖల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోరాటాల ఫలితమే పదోన్నతులు, బదిలీల షెడ్యూలు విడుదల

డిటిఎఫ్ రాష్ట్రప్రధాన కార్యదర్శి టి టి లింగారెడ్డి

నవతెలంగాణ-పర్వతగిరి



పోరాటాల ఫలితంగానే పదోన్నతులు,బదిలీల షెడ్యూల విడుదల జరిగిందని డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.టి.లింగారెడ్డి అన్నారు.మండల కేంద్రం లోని జెడ్పీ హెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో శనివారం ఆ సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా డిటిఎఫ్ పనిచేస్తుందని అన్నారు.317 జీవో వల్ల కలిగే నష్టాలు గూర్చి ఆవేదన చెందారు.ఉపాధ్యాయులందరికీ జీరో సర్వీసు కల్పిస్తూ బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించినట్లయితే ఎలాంటి సమస్యలు రాకపోయేవని అన్నారు. బదిలీల కన్నా పదోన్నతులు ముఖ్యమని ఒక ఎస్జీటీ ఉపాధ్యాయులు ఎస్జీటీలుగానే పదవి విరమణ పొందుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఏకీకృత సర్వీస్ నిబంధనల కొరకు ప్రభుత్వం చొరవ చూపి కేసును విరమింపజేసి సమస్యకు పరిష్కారం చూపించినట్లయితే అనేక మంది ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. దంపతులిద్దరూ పనిచేసే ప్రాంతాలు, పనిచేసే దగ్గరలో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వ కల్పించిన వెసులుబాటును కొందరు పక్కదారి పట్టిస్తున్నారని వారన్నారు. ఎలక్షన్ నోటిఫికేషన్ కంటే ముందే బదిలీలు పదోన్నతుల ప్రక్రియ ప్రారంభమైనది కాబట్టి ఈ బదిలీలు పదోన్నతులు ఆగవని వారు తెలిపారు. రాష్ట్రంలో పాఠశాలల పర్యవేక్షాధికారుల కొరత ఉందని వారిని ఈ పదోన్నతులలోనే నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అనంతరం మండలం లోని కల్లెడ కు చెందిన డిటిఎఫ్ సీనియర్ సభ్యులు తక్కల్లపల్లి సూరయ్య తల్లి ఇటీవల మృతిచెందగా బాధితుని ఇంటికి వెళ్లి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిలర్ ఉప్పలయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షులు గోవిందరావు,జిల్లా కార్యదర్శి మహంకాళి రామస్వామి, మండల ప్రధాన కార్యదర్శ కందకట్ల రమేష్, సీనియర్ సభ్యులు చంద్రమౌళి,బసికె రాజు,కంప్యూటర్ ఆపరేటర్ జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అసమాన్య ప్రతిభ

ఇన్నోవేషన్ చాలెంజ్‌లో ఐదు రకాల పరికరాల తయారీ

విద్యార్థులకు పార్టిసిపేషన్ పత్రాల అందజేత





నవతెలంగాణ-శాయంపేట

తోటి పిల్లలతో కలిసి ఆడుతూ, పాడుతూ చదువుతూ అల్లరిగా తిరిగే వయసులోనే సామాన్య శాస్త్ర ఉపాధ్యాయుడి ప్రోత్సాహంతో వారి మేధస్సుకు పదునుపెట్టారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలించి అందరికీ అనుకూలంగా ఉండేలా కిట్స్ తయారు చేసి అందర్నీ అబ్బురపరిచారు. తెలంగాణ రాష్ట్ర స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్ ఆన్లైన్ ప్రోగ్రాంలో శాయంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 20 మంది విద్యార్థులు పాల్గొని 5 ప్రాజెక్టులు తయారుచేసి పార్టిసిపేషన్ పత్రాలను అందుకున్నారు. శాయంపేట జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠశాల హెచ్ ఎం వెంకటేశ్వరరావు, సైన్స్‌మాస్టర్ సత్య ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ ప్రోగ్రామ్ గురించి వివరించారు. నలుగురు విద్యార్థులు ఒక టీంగా ఏర్పడి ఏదైనా ప్రాజెక్టు తయారు చేయాలని ఆదేశించారు.

మల్టీపర్పస్ చైర్

పాఠశాలలో 8వతరగతి చదువుతున్న రంగు సంజయ్, తోటి మిత్రులు గొట్టిముక్కల సాయికృష్ణ, వల్పదాస్ సాత్విక్, మామిడి దీక్షిత్ సాయితో కలిసి వృద్ధాప్యంలో వృద్ధులు పడుతున్న ఇబ్బం దులను గుర్తించి మల్టీపర్పస్ చైర్‌కు శ్రీకారం చుట్టారు. ఈ కుర్చీలోనే రెండుడ్రాలు పెట్టడం వల్ల అందులో మెడిసిన్స్ ఉంచుకోవడానికి, వాటర్ బాటిల్ స్టాండ్, హైడ్రాలిక్‌తో రెస్ట్‌సీటు, ఆక్సిజన్ స్టాండ్, కాళ్లకు విశ్రాంతి తీసుకోవడానికి పెడల్స్, భోజనం చే యడానికి టేబుల్ మేట్, ఒకేకుర్చీలో సమకూర్చారు. చైర్ మువ్ కావడానికి కాళ్లకింద గ్రిల్స్ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వృద్ధులు ఎలాంటి అవస్థలు పడ కుండా మల్టీపర్పస్ కుర్చీలోనే అన్ని వసతులు కల్పిస్తూ తయారు చేశారు.

ఫిక్షన్ మోటార్ ఎలక్ట్రిక్ వాహనం

8వ తరగతి చదువుతున్న బాసాని విగ్నేష్ తోటి విద్యార్థులు దాసరి జగదీష్, బండారి ఫణీంద్ర, వల్పదాస్ వర్షిత్ సహాయంతో ఫిక్షన్ మోటార్ ఎలక్ట్రిక్ వాహనాన్ని రూపకల్పన చేశారు. ప్రస్తుతం మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగం పెరగడం, వాహనాలు వెళ్తున్నప్పుడు బ్యాటరీ చార్జింగ్ పడిపోతే వాహనం ఆగిపోవడం జరుగుతుందని, దీనిని గుర్తించి వాహనం నడుస్తున్నప్పుడే ఆటోమెటిక్ రీచార్జ్ అయ్యేలా, స్పీడ్ పెరిగేలా, కిలోమీటర్ల దూరం ఎక్కువ వచ్చేలా వాహనాన్ని రూపకల్పన చేసినట్లు విగ్నేష్ తెలిపారు.

పోర్టబుల్ వాటర్ ప్యూరిఫైర్

పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఎస్. వంశీ తోటి విద్యార్థులు సాయిచరణ్, ప్రశాంత్, చరణ్ లతో కలిసి పోర్టబుల్ వాటర్ ప్యూరిఫైయర్ పరికరాన్ని రూపకల్పన చేశారు. ఈ పరికరాన్ని పాకెట్లో వేసుకుని ఎక్కడికైనా తీసుకువెళ్లచ్చని, దీని ద్వారా నీరు కలుషితం కాకుండా స్వచ్ఛమైన నీటిని తాగవచ్చని తెలిపారు. లిస్పీకింగ్ డ్రాలి పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థి ఎస్. ధనుష్ తోటి విద్యార్థులు చరణ్, హర్షిత్, నిఖిల్ తో కలిసి స్పీకింగ్ డ్రా పరికరానికి రూపకల్పన చేశారు. అందత్వం కలిగిన వికలాంగులు వారికి కండ్లు కనిపించక ఒకరిపై ఆధారపడాల్సి వస్తుందని, వారు రోజు వారి వేసుకునే మెడిసిన్స్ వారు వేసుకునేలా ఈ పరికరం ఉపయోగపడుతుందని తెలిపారు. ఒక టేబుల్‌లో డ్రాలు ఏర్పాటు చేస్తామని, దానికి సెన్సార్ స్పీకర్ ఏర్పాటు చేయడం వల్ల మెడిసిన్స్ కోసం డ్రా తెరిచినప్పుడు ఒక్కొక్క డ్రా తెరిచినప్పుడు ఉదయం డ్రా ఉదయం అని, ఏ సమయానికి ఆ సమయం స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. వికలాంగులకు ఇబ్బందులు ఉండవన్నారు.

ఆయుర్వేదిక ఔషధ మూలికలు

పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అరుణ్ కుమార్ తోటి విద్యార్థులు శశివరుణ్, ఋషి కుమార్, అమరేందర్‌తో కలిసి ఆయుర్వేద ఔషధ మూలికలను తయారు చేశారు. ప్రకతిలో మొలిచిన నల్లాల ఆకుపై పరిశోధనలు చేసి గాయాలు మానడానికి ఏ విధంగా వినియోగించాలో ప్రాజెక్టు తయారు చేశారు. ఈ ప్రాజెక్టులను ఆన్లైన్లో ఇన్నోవేషన్ ఛాలెంజ్ కు పంపించగా 20 మంది విద్యార్థులకు పార్టిసిపేషన్ పత్రాలను అందివ్వగా, హెచ్ఎం వెంకటేశ్వరరావు, ఎస్ఎంసి చైర్మన్ అబ్దుల్లా, సైన్స్ మాస్టర్ సత్యప్రసాద్, ఉపాధ్యాయులు విద్యార్థులకు అందజేసి అభినందించారు. విద్యార్థులు తయారుచేసిన కిట్స్ రాష్ట్రస్థాయిలో కూడా ఎంపికయ్యే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అసమాన్య ప్రతిభతో సమాజంలో జరుగుతున్న పరిణామాలను అవగతం చేసుకొని సొంత మేధస్సుతో కిట్స్‌తయారు చే యడం అభినందనీయమని హెచ్ఎం వెంకటేశ్వర్‌రావు తెలిపారు.

యువతకు ఉపాధి కల్పించే దిశగా కార్యాచరణ : కొత్తగట్టు

నవతెలంగాణ-మట్టెవాడ



చేపల వృత్తిలోనే కాకుండా విద్యా ఉద్యోగ రంగాల్లో సైతం పాగా వేయాలనే ఆలోచనతో ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం యూనియన్ (మెపా) ఆధ్వర్యంలో వరంగల్‌లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) హాలులో శనివారం మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ మేళాకు వివిధ హెచ్ డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, ఎస్‌బీఐలైఫ్, ఎస్‌బీఐ కార్డ్, జీయో, శ్రీరాం తదితర కంపెనీల ప్రతి నిధులు రాగా, ఉమ్మడి వరంగల్‌లోని వివిధ గ్రామీణ ప్రాంతాల నుంచి 200 మందికి పైగా ఉద్యోగార్థులు హాజరవ్వగ 60 మంది ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై మాట్లాడుతూ మెపా ఎజెండా అయిన విద్యా, ఉపాధి, ఉద్యోగ, సాధికారత లక్ష్యంగానే ముందుకు సాగుతున్నామని అన్నారు. ఆ దిశగానే ఈ ఏడాది 10వేల మందికి రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా కార్యాచరణ చేశామన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో విస్తృత పరిచయాలు ఉన్న నర్సింహుల రాకేష్‌ను మెపారాష్ట్ర ప్లేస్‌మెంట్‌సెల్ కన్వీనర్‌గా నియమించినట్లు తెలిపారు. మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఈ2022-23 సంవత్సరాన్ని మెపా ఉద్యోగనామ సంవత్సరంగా తన ఎజెండా ప్రకటించి ఆదిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ప్రప్రథమంగా సిద్దిపేట జిల్లాలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా విజయవంతంను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ రాష్ట్రమంతటా జాబ్ మేళాలకు ఏర్పాటు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ ఈ కార్యక్రమంలో రాష్ట్ర మెపా ప్లేస్‌మెంట్‌సెల్ కన్వీనర్ నర్సింహుల రాకేష్, డాక్టర్ కట్ల శ్రీనివాస్, బాలబోయిన రమాదేవి, పిల్లి సునీల్‌కుమార్, ఉడుత మహేందర్,బోనాల రమేష్, పోలు పరమేశ్వర్, కౌటం రమేష్, తక్కెళ్ల నరేష్, భూమా భిక్షపతి,తాళ్ల రవి,నిమ్మల ప్రశాంత్,జీవన్, స్వామి ముదిరాజ్ ,జాబ్ ఆస్పిరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు అల్పాహారం అందజేత

నవతెలంగాణ-వరంగల్

'నవతెలంగాణ' ఎఫెక్ట్

జిల్లాలోని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించేందుకు ఉపాధ్యాయులు సాయంత్రం ఆరు గంటల వరకు ప్రత్యేక బోధన తరగతులు నిర్వహిస్తున్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం సాయంత్రం స్నాక్స్ ఇవ్వనందున, విద్యార్థులకు అందని అల్పాహారంఅనే కథనం ఇటీవల 'నవతెలంగాణ' పత్రికలో వెలువడిన విషయం విదితమే. నవతెలంగాణ పత్రికలో వెలువడిన కథనానికి పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన స్పందించి ప్రభుత్వ యాజమాన్యం గలపాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేయాలని ప్రతిజిల్లా విద్యాశాఖ అధికారులకు ఉత్తర్వులు జారీచేయడం పట్ల ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-గీసుగొండ (ఆత్మకూర్)



మండలములోని ఎలుకుర్తి హవేలీ ప్రభుత్వ పాఠశాలలో 1968-73 వరకు పదవ తరగతి చదువుకున్న ప్రతి ఒక్కరు ఆదివారం ఎలుకుర్తి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించే పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి కుటుంబ సభ్యులతో వచ్చి విజయవంతం చేయాలనీ పాఠశాలపూర్వ విద్యార్థి, తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, నిమ్స్ హాస్పిటల్ లైజనింగ్ అధికారి డాక్టర్ మార్త రమేష్ కోరా రు. ఎలుకుర్తి హవేలీ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉద్యోగ, వ్యాపార ఇతర రంగాలతో పాటు అప్పుడు తన తో చదువుకున్న 1968నుండి 73 వరకు చదువుకున్న ఐదుబ్యాచ్‌లు సుమారుగా 500 మందిని తనసొంత డబ్బులు వెచ్చించి సన్మానించనున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధపార్టీల ప్రతినిధులు, ప్రజా ప్రతి నిధులు, అధికారులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆహ్వానించారు.

శ్రమదానం చేసిన ఆల్టిట్యూడ్ విద్యార్థులు

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం, మరియు ఎల్కతుర్తి బస్టాండ్ ఆవరణలో, ఆల్ట్ ట్యూడ్ విద్యార్థులు శనివారం శ్రమదాన కార్యక్రమం చేపట్టారు. ప్రిన్సిపల్ సుంకనపల్లి ప్రవీణ్‌కుమార్, పిఈటి తిరుపతి ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం చేపట్టిన అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో జరుగు పనితీరును, విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట విద్యానగర్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 2003-04 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు సుధాకర్, రిటైర్డ్ హెచ్ఎంలు కనకమ్మ, రమేష్ బాబు, ఉపాధ్యాయులు కనకరాజు, సుధాకర్ రెడ్డి, లింగారావు, అప్సర్, ఆగయ్య, తాబేటి రాజేందర్, పెరుమాండ్ల సాంబమూర్తి, రమాదేవి, హమీదా పర్వీన్, ఆడెపు రమేష్ , రికార్డ్ అసిస్టెంట్ విజయ్ కుమార్, పిఈటి జ్యోతి, ఓఎస్ వసంతలను పూర్వవిద్యార్థులు జ్ఞాపికలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పెన్‌బాక్స్‌లను ప్రధానోపాధ్యాయులు అందించారు.

ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు వినయ్, మురళి మహేష్, అశోక్, మధు, క్రాంతి, సలావుద్దీన్, జహంగీర్, అవినాష్, రాకేష్, రాజ్‌కుమార్, కృష్ణ చైతన్య శంకర్, హంసరాజు, శివకృష్ణ, ఫర్హాన్, నరేష్, రాజేష్, అస్లాం, శ్రీనాథ్, ప్రసాద్, పవన్, చరణ్, వజీర్ తదితరులు పాల్గొన్నారు.

అకౌంటింగ్ బ్యాంకింగ్ ఫైన్సియల్ సర్వీస్ ప్రారంభం

నవతెలంగాణ-హన్మకొండ



ఫ్రెష్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, విద్యార్థి దశలో ఉన్న విద్యార్థులకు పరిశ్రమల పనితీరుపై అవగాహన, వృద్ధి కల్పించడం కోసం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఏబియఫ్స్ కోచింగ్ ఇనిస్టిట్యూట్ సంస్థ ఎండి ఫరూక్ తెలిపారు. శనివారం సంస్థ ప్రతినిధులతో కలిసి వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సంస్థ స్థాపించడానికి ముఖ్య ఉద్దేశం విద్యార్థులకు విద్యార్థి దశలో మరియు అనుభవంలేని పట్టభద్రులైన విద్యార్థులకు విద్యతోపాటు పరిశ్రమల పనితీరుపై అవగాహన, శిక్షణ మరియు నైపుణ్యతాభివద్ధి కల్పించడం.ఈ పోటీ ప్రపంచంలో తోటి విద్యార్థులతో తులనాత్మక అంచనా ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాస అభివద్ధి, వ్రాత పరీక్ష, ఇంటర్వ్యూలో పైచేయి సాధించాలని అనుకుంటే పరిశ్రమలకు కావలసిన నైపుణ్యాభివృద్ధి వల్ల వారి ఉద్యోగ ఎంపికలో ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ఇన్స్టిట్యూట్ ద్వారా పరిశ్రమ, విద్యాసంస్థ మధ్య ఒక వంతెన, ఒక ప్లాట్‌ఫాంతో తోడ్పడాలని ఆకాంక్షిస్తున్నామని తనకున్న 18 సంవత్సరం సుదీర్ఘ అనుభవాన్ని విద్యార్థులతో పంచడం అకౌంటింగ్, బ్యాంకింగ్ మరియు ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాల్లో ఉన్న అనుభవాన్ని కంప్యూటర్ అకౌంటింగ్, డిజిటల్ విద్య ద్వారా రియల్ టైం పరిశ్రమల అనుభవాన్ని తరగతిగదులకు తీసుకొని రావడం, దానివల్ల విద్యార్థులకు సత్ఫలితాలు తేవడం మా ముఖ్య ఉద్దేశం అని ఈ అవకాశాన్ని అందరు విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాసిడి సంతోష్ తల్లి బాసడి లక్ష్మి మతిచెందగా వారి కుటుంబ సభ్యులను అలాగే ఇటీవల మతి చెందిన తల కంప రాజయ్య కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఓదార్చి, పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఉప సర్పంచ్ ధర్మారావు, బీసీ రైతు నాయకులు వరికేల కిషన్‌రావు, నాగుర్ల సంతోష్, తాళ్లపల్లి రమేష్ గౌడ్ బాపూరావు, రాజేశ్వరరావు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

నేడు స్కూల్ అసిస్టెంట్ లు హాజరు కావాలి

నవతెలంగాణ-సుబేదారి

ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల ప్రక్రియ 2023 లో భాగంగా నేడు గెజిటెడ్ హెడ్మాస్టర్ పదోన్నతికి సంబంధించిన సీనియార్టీ లిస్టులో ఉన్న జిల్లా పరిషత్ ,ప్రభుత్వ యాజమాన్యస్కూల్ అసిస్టెంట్స్ హాజరు కావాలని హనుమకొండ డీఈవో అబ్దుల్‌హై తెలిపారు. ఆర్జెడి ఆదేశాలతో ఒరిజినల్ సేవపుస్తకంతో డీఈవోకార్యాలయంలో ఉదయం 9:30గంటలకు హాజరు కావాలన్నారు.

ఆయుష్మాన్ భారత్ యోజన రిజిస్ట్రేషన్ క్యాంప్

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని చింతల్ పోచమ్మ గుడి సమీపంలో శనివారం బిజెపి 26వ డివిజన్ అధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ యోజన ఉచిత రిజిస్ట్రేషన్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ కుసుమ సతీష్ బాబు సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఆడెపు వెంకటేష్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ యోజన ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య భీమా పథకం అని అన్నారు. ఈపథకం ద్వారా అర్హులైన ప్రతి భారతీయుడికి రూ. 5లక్షల ఆరోగ్య బీమా ఉంటుందన్నారు.

ప్రతి ఒక్కరూ ఈ భీమా పథకంలో చేరుటకు ఉచిత రిజిస్ట్రేషన్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు దుస్స శ్రీధర్, ఆకారపు శేఖర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

దమ్మూరులో కార్డెన్ సెర్చ్



నవతెలంగాణ-మహాదేవపూర్

పలిమెలమండలం దమ్మూరు గ్రామంలో కమ్యునిటీ కాంటాక్ట్‌లో భాగంగా సీఆర్పీ ఎఫ్ డీఎస్పీ ప్రసాద్, మహాదేవపూర్ ఎస్సై భవానీ సేనా ఆధ్వర్యంలో శనివారంకార్డన్ సెర్చ్ నిర్వహించారు. బూరు గూడెంలో తనిఖీలు నిర్వహించిన అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ మావోయిస్టులకు ఆశ్రయం ఇవ్వకూడదని అన్నారు. మావోయిస్టులు ప్రభుత్వ విధానాలకు, ప్రజా జీవనానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని తెలిపారు. మావోయిస్టులకు ఆశ్రయం ఇచ్చినా, సహాయం చేసినా చట్ట పరంగా చర్యలు ఉంటాయని తెలిపారు. యువత చెడువ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత చదువులు చదుకోవలని సూచించారు. అనంతరం మావోయిస్టులు గోదావరి దాటి తెలంగాణలోకి ప్రవేశించే ఫెర్రీ పాయింట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భవాని సేన్, ఎస్ఐ ఆఫ్ పోలీస్ , ప్రసాద్ సీఆర్పీఎఫ్ డిఎస్పి, సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రోగ్రెస్ హైస్కూల్ లో ప్రోగ్రెస్ ఇన్నోవేటర్స్ ఫెస్ట్ ఆఫ్ అటల్ ఎగ్జిబిషన్



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండ రెడ్డి కాలనీలోగల ప్రోగ్రెస్ హైస్కూల్ లో శనివారం 'ప్రోగ్రెస్ ఇన్నోవేటర్స్ ఫెస్ట్ ఆఫ్ అటల్ - 2023 ఎగ్జిబిషన్' నిర్వహించారు. పిఫా 2023కి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్ మాజీ రిజిస్ట్రార్ బైరు వెంకటరాంరెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్స్ విభాగంలో 70కి పైగా చేసిన ఎగ్జిబిట్లను తిలకించారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను కొనియాడారు. నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని సరైన పాఠశాల ఉంటే వారిని అద్భుతంగా తీర్చిదిద్దవచ్చని అద్భుతాలు సృష్టించవచ్చని తెలిపారు. విశిష్ట అతిథిగా హాజరైన ఎంజీఎం హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులను పోటీ ప్రపంచంలో పడేసి మానవతా విలువలు లేకుండా పాఠశాలలు నడుస్తున్న ఈ తరుణంలో మార్కులతో సంబంధంలేని అత్యధికమైన ప్రయోగ శాలతో ప్రోగ్రెస్ పాఠశాల నడిపిస్తుందని అభినందించారు. విద్యార్థులు తయారుచేసిన ఎగ్జిబిట్లను సందర్శించి హెూం ఆటోమేషన్, ఎ న్విరాన్మెంట్, సైన్స్ అండ్ అప్లియన్సెస్, బాడీ పార్ట్స్ అండ్ ఇట్స్ ఫంక్షన్స్ ఎలక్ట్రి కల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగాలలో తయారుచేసిన పేషెంట్ మానిటరింగ్ సి స్టం, ఆక్సిజన్ అండ్ రెస్పిరేషన్ మేజర్స్ ఆకట్టుకున్నాయన్నారు. మానవతా విలువలతో కూడిన ఆదాయ వనరులు పెంచే ఖర్చులు తగ్గించే అటువంటి ఉత్పత్తులు తయారు చేయాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో స్వచ్ఛ ప్రోగ్రెస్ ,ఇంగ్లీషు ల్యాబ్, టింకరింగ్ ల్యాబ్ ప్రత్యేకమైన శైలిలో పనిచేస్తాయని తెలియజేశారుఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగరాజు , ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థికి చేయూత

నవతెలంగాణ-శాయంపేట

తమతోపాటు చదువుకున్న చిన్ననాటి మిత్రుడు తండ్రి అనారోగ్యంతో బాధపడుతూ ఆకాలమరణం చెందగా, విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు 30 వేల నగదు అందించి ఆ కుటుంబానికి చేయూతనిచ్చారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన చంద దేవేందర్ తండ్రి బుచ్చయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. దేవేందర్ తో పాటు జెడ్ పి హెచ్ ఎస్ పెద్దకోడపాక లో 2005-06 లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు విషయం తెలుసుకొని ఆదివారం సందర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, 30 వేల రూపాయల నగదు ఆర్థిక సహాయాన్ని అందించి తమ దాతత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దాసి శ్రావణ్ కుమార్, కోగీల సుమన్, కొండ కిరణ్, నాగేల్లి నాగరాజు, రంగు రాజేష్, మంద రమేష్, రాజోజు రాజు తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని మహాదేవపూర్ మాజీ ఎంపీపీ బాపు రెడ్డిసతీమణి రాజుబాయి కొన్ని రోజుల కిందటి నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా బీఆర్ఎస్ నాయకులు, కాటారంసహకార బ్యాంకు చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి శనివారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని ఏకశీల (మాక్స్ కేర్)మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పరామర్శించి, తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

తాండ్ర కుమార్ వర్ధంతి జయప్రదం చేయండి



నవతెలంగాణ-హన్మకొండ

యంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహిస్తూ మరణించిన అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ ప్రథమ వర్ధంతి కార్యక్రమాల పోస్టర్ ను శనివారం హన్మకొండ అంబేద్కర్ సెంటర్‌లో యంసిపిఐ(యు) హన్మకొండ జిల్లా కమిటీ అధ్వర్యంలో గోడ పత్రికలు ఆవిష్కరించారు. అనంతరం ఎన్‌రెడ్డి హంసరెడ్డి మాట్లాడుతూ తాండ్రకుమార్ ప్రథమ వర్ధంతి కార్యక్ర మంలో భాగంగా ఫిబ్రవరి 14న మియాపూర్ లోని అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ స్మారక స్థూపం నుండి ముజాఫర్ అహ్మద్ నగర్ వరకు ప్రదర్శన అనంతరం విగ్రహావిష్కరణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రథమ వర్ధంతి సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మియాపూర్, ముజఫర్ అహ్మద్‌నగర్‌లలో జరుగు కామ్రేడ్ తాండ్ర కుమార్ స్మారక స్థూపం నుండి ప్రదర్శన, ముజఫర్ అహ్మద్ నగర్ లో మధ్యాహ్నం 1గంటలకు విగ్రహావిష్కరణ అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు ప్రథమ వర్ధంతి సభ విజయవంతం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాస్ సావిత్రి పార్టీ సభ్యులు శ్రీనివాస్, గీత నరసమ్మ రామ్, సరిత జయ పాల్గొన్నారు.

ఫ్రీజర్ బహుకరించిన కార్పొరేటర్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మధ్య తరుగతి ప్రజానీకం ఎవరైన చనిపోతే వారికి సుమారు రూ.5వేల నుండి రూ.6వేలు ఖర్చు అవుతున్న దృష్ట్యా కార్పొరేటర్ జక్కుల రజితవేంకటేశ్వర్లు తన తల్లి దండ్రులు జక్కుల పోచమ్మ మొండయ్యు భీమారం, కోమటిపల్లికి ఉపయోగపడే విధంగా రెండుఫ్రీజర్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లాసభ్యులు సంగాల విక్టరీబాబు, బీఆర్ఎస్ 55వ డివిజన్ ఎస్సీసెల్ అధ్యక్షులు నమిండ్ల రవీందర్, నమిండ్ల అరుణ్,గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బూరవెంకటస్వామి, పంతులు చిలుక సుదీర్, తాబేటీ శ్రీధర్, జక్కుల రాహుల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రికి ముస్తాబవుతున్న కోట గుళ్ళు



నవతెలంగాణ-గణపురం

ఈనెల 18న నిర్వహించనున్న శివరాత్రి మహోత్సవ వేడుకలకు కోటగుళ్లు ముస్తాబవుతోంది. ఆలయ ప్రాంగణంలో చేపట్టే పారిశుద్ధ్య పనులను శనివారం గణపురం సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ ప్రారంభించారు. నాగదేవునివద్ద పూజలు నిర్వహించిన అనంతరం పనులను సర్పంచ్ ప్రారంభించారు. వారం రోజులపాటు ఆలయ ప్రాంగణంలో పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమం కొనసాగుతుందని దేవేందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా అర్చకులు నరేష్ పూజాకార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు నాగపురి శ్రీనివాస్ గౌడ్, పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్య నిర్మూలన వైపు మొగ్గు చూపాలి

జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



నవతెలంగాణ-మహాదేవపూర్

ఉన్నత చదువులు చదివిన యువత నిరుద్యోగ సమస్య నిర్మూలన వైపు మొగ్గు చూపాలని బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జీ,పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. కార్యకర్త పిలుపు మేరకు పలిమెల మండలం బూర్గుగూడెంలోమినిస్ట్రీ ఆఫ్ ఐటీ ఆధ్వర్యంలోశనివారం డిజిటల్ విలేజ్‌లో భాగంగా ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభించిన మంథని నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, జిల్లా యువనాయకులు జక్కు రాకేష్ ఈ కార్యక్రమంలో రెండు మండలాల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, జవాల్లింగంపల్లి శ్రీనివాసరావు, జవాజి తిరుపతి,రెండు మండలాల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్బంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ మారుమూల గ్రా మాలను డిజిటల్ విలేజ్‌గా ఏర్పాటు చేయడం ద్వారా పేద ప్రజలకు అనేక విధాలుగా ప్రయోజనం చేకూరు తుందన్నారు. గ్రామాల్లోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీఎస్సీ కేంద్రాలు ఎంతో ఉపయోగపడే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇంటి దగ్గరే ఆర్థిక లావాదేవిలు, రెవెన్యూ పరమైన అంశాలు, బ్యాంకు అకౌంట్‌లు, ఇతరత్రా సేవలను ఈ కేంద్రాల ద్వారా వినియోగించుకోవచ్చున్నారు. అయితే గ్రామాల్లోని ప్రజలకు ఇబ్బందులు లేకుండా వంద డిజిటల్ విలేజ్‌లుగా మార్చేందుకు మినిస్ట్రీ ఆఫ్ ఐటీ శ్రీకారం చుట్టిందని, అందులో నియోజకవర్గంలోని బూర్గుగూడెం ఎంపిక అయిందన్నారు. మన ఊరికి చెందిన సర్వేష్ అనే యువకుడు వివిధ సేవలు అందిస్తాడని తెలిపారు. గ్రామాల్లోని నిరుపేదలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డిజిటల్ విలేజ్ ద్వారా అనేక ఉపయోగాలుంటాయన్నారు. అదే విధంగా గ్రాడ్యువేషన్ చేసిన యువకులు సైతం ఇలాంటి ఉపాది మార్గాలను ఎంచుకుని ప్రజలకు సేవలు అందించే దిశగా అడుగులు వేయాలన్నారు. నియోజకవర్గంలోని మారుమూల గ్రామమైన పలిమెల మండలం బూర్గు గూడెంకు ఒకప్పుడు రావాలంటే ఎంతో కష్టపడేవారని, ఎలాంటి సౌక ర్యాలు లేకుండా ఉండేదన్నారు.ప్రత్యేక తెలంగాణ రా ష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ ప్రభుత్వం బూర్గు గూడెంకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, ఈనాడు క్షణాల్లోమండల కేంద్రాలకు, ఇతర ప్రాంతాలకు వెళ్లే సౌకర్యాలున్నాయని, అలాగే కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీఆఫ్ ఐటీలో ఈ గ్రామం సెలక్ట్ కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భూపాలపల్లి జిల్లాలో వంద డిజిటల్ విలేజ్‌లను త్వరగా ఏర్పాటు చేసి దేశంలో ఆదర్శంగా నిలుపాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను ఆయన కోరారు. నియోజకవర్గంలో మరిన్ని గ్రామాలను డిజిటల్ విలేజ్‌లుగా ఎంపిక చేసి సీఎస్సీ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతంలోని పేదవర్గాలకు పెద్ద ఎత్తున ఎక్కడ అవకాశం వస్తే అక్కడ అందిపుచ్చుకునే అంశంలో తమవంతు పూర్తి సహకారం ఉంటుందని, సీఎస్సీ కేంద్రం ఏర్పాటు చేసిన సర్వేష్ ఈ ప్రాంతంలోని నిరుపేదలకు పూర్తి స్థాయిలో సేవలు అందిస్తూ ఆర్థికంగా అభివద్ది చెందాలని ఆయన ఆకాంక్షించారు.

రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే వ్యక్తి మృతి



నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తాడిచెర్ల ఆర్అండ్ఆర్ సైట్‌కు మట్టి తరలిస్తున్న టిఎస్ 02 యుబి 4778 అనే నెంబర్ గల టిప్పర్ ఢీకొని బాణాల రమేష్ (45) అనే వ్యక్తి మతి చెందిన సంఘటన మండల కేంద్రమైన తాడిచెర్లలో తెల్లవారుజామున చోటుచేసు కుంది. స్థానికుల, కొయ్యూర్ పోలీసులు పూర్తి కథనం బాణాల రమేష్ తోపాటు పలువురు ఓ పెళ్లి డిజెలో డాన్సు చేస్తున్న క్రమంలో అటువైపు మట్టిలోడ్ తో వస్తున్న టిప్పర్ అదుపుతప్పి ప్రమాదవశాత్తు ఢీకొట్టడంతో రమేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లుగా తెలిపారు. మతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ ప్రధాన రహదారిపై కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, పలు పార్టీల నాయకులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బైఠాయించి ఆందోళన,నిరసన కార్యక్రమాలు చేపట్టారు.బాధిత కుటుంబాన్ని గుత్తేదారు ఆర్థికంగా ఆదుకోవాలని స్థానిక ఎంపిటిసి సభ్యురాలు రావుల కల్పన మొగిలి, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్, పీఏసీఎస్ చైర్మన్ ప్రకాష్ రావు, వార్డు సభ్యుడు బండి స్వామి, బిఆర్ఎస్ పార్టీ మండల అధికారప్రతినిది బండి రాజయ్య సంగిభావం ప్రకటించి ఆందోళన ఉదతం చేశారు.అక్రమంగా మట్టి తరలిస్తున్న గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలని, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా ఒక నిండుప్రాణం పోయిందని వాపోయారు.

సంఘటన స్థలం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకు కాటారం ఎస్ఐ శ్రీనివాస్, కొయ్యూర్ ఏఎస్ఐ కుమార స్వామి సిబ్బందితో భారీ బందోవస్తు నిర్వహించారు.బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామనడంతో ఆందోళన విరమించారు. మతుని భార్య బాణాల దేవక్క పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా పోలీసులు తెలిపారు.

ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించాలి : పోరిక సమ్మయ్య



నవతెలంగాణ-భూపాలపల్లి

గత సంవత్సరం కాలంగా పెండింగ్ లో ఉన్న జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు డబ్బులు చెల్లించాలని, దూర ప్రదేశాలలో కాకుండా సొంత గ్రామాలలోనే పనిని కల్పించాలని జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ పోరిక సమ్మయ్య నాయక్ అన్నారు. శనివారం భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు ఆ గ్రామంలో కాకుండా భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ రహదారి బాంబుల గడ్డ నుండి మేడిపల్లి వరకు సుమారు 13 కిలోమీటర్ల వరకు ఇరువైపులా చేపట్టిన మొక్కల సంరక్షణ పనులను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోడూరి రమేష్ గుర్రంపేట నాలుగవ వార్డు సభ్యుడు అజ్మీర శ్యామ్ ల తో కలిసి పరిశీలించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గుర్రంపేట గ్రామానికి చెందిన సుమారు 30 మంది కూలీలకు ఆ గ్రామంలో పని కల్పించకుండా కమలాపూర్ గ్రామంలో పంచాయతీ పరిధిలో పనులు చేయిస్తుండడంపై ఆవేదన వ్యక్తం చేశారు జాతీయ రహదారిపై ఉపాధి కూలీలకు మంచినీళ్లు, నీడ, వైద్య సౌకర్యం కల్పించలేదని ఆరోపించారు. కూలీలను తరలించేందుకు గుర్రంపేట గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను వినియోగించి గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని, అదేవిధంగా పెద్దాపూర్ గ్రామపంచాయతీ ట్యాంకర్ ను వినియోగిస్తున్నారని ఆయన ఆరోపించారు. అధికారులు, పాలకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

గుర్రంపేట గ్రామపంచాయతీ పరిధిలో సుబ్బక్క పల్లి సమీపంలో ప్లాంటేషన్ పనుల నిమిత్తం సుమారు 200 మంది కూలీలు గత సంవత్సరం క్రితం పనులు చేపట్టినప్పటికీ ఇప్పటివరకు కూలి డబ్బులు చెల్లించలేదని ఆరోపించారు. గ్రామాల్లో హరితహారం లో నాటిన మొక్కలకు సంరక్షణ కరువైందని ట్రీ గార్డులు లేక నీళ్ల పోయాక మొక్కలన్ని ఎండిపోయాయని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కూలీలకు కూలి డబ్బులు చెల్లించాలని సొంత గ్రామాలలోని పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారంచుడతామని హెచ్చరించారు. దీనిపై ఏపీవో రాజయ్యను ఫోన్ లో వివరణ కోరగా కమలాపూర్ గ్రామ కూలీలకు పని దినాలు పూర్తి కావడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు పనులను త్వరగా పూర్తి చేసేందుకు భూపాలపల్లి మండలంలోని పలు గ్రామాల కూలీలతో పనులను చేపట్టడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ ల ట్రాక్టర్లకు ఈజీఎస్ నుండే డబ్బులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు.

రైతులకు పూర్తిగా త్రీఫేస్ కరెంటు ఇవ్వాలి

ఎసిడి ఛార్జీలు వసూలు చేయవద్దు

మంథని శాసనసభ్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మహాదేవపూర్

ఎసిడి చార్జెస్ కు సంబంధించి దాదాపు ఈ రాష్ట్రంలో మరొక్కసారి కన్జ్యూమర్ పై పెద్ద ఎత్తున భారం పడతా ఉంది ప్రతి ఇంటికి 2000 నుండి 3000 రూపాయల వరకు అదనంగా బిల్స్ వస్తుంది, ఈ బిల్స్ వల్ల సామాన్య ప్రధానికం ఇబ్బంది పడుతున్నారు. ఏసిడి చార్జీలు కలెక్ట్ చేయవద్దని, ట్రు ఆఫ్ చార్జెస్ సంబంధించి గత నాలుగు సంవత్సరాలుగా కరెంటు కొంటఉన్న సందర్భంలో డిస్కొంమస్ కూడా ఈఆర్సికి కూడా అప్లికేషన్ పెట్టినట్టు తెలిసింది,16 వేల కోట్ల రూపాయలు సంబంధించి వినియోగదారులపై అదనపు భారం వేయాలని చూస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సోదరులకు పూర్తిస్థాయిలో కరెంటు త్రీఫేస్ ఇవ్వడం లేదు, రాష్ట్రంలో ఐదు ఆరు గంటల వరకు మాత్రమే ఇస్తా ఉన్నారు, దీనివల్ల నీరు అందక పంటలు ఎండిపోతా ఉన్నాయి, రైతులకు సమస్యలున్నాయి. ప్రభుత్వం పబ్లిసిటీకి 1000 కోట్లు బడ్జెట్ పెట్టుకున్నారు, ఎన్నికలు వస్తుందని ఈ నిధులు పబ్లిసిటీకి పెట్టుకున్నారు, ఈ నిధులే ఉద్యోగుల సంక్షేమానికి డబుల్ బెడ్ రూమ్ కు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు పెడితే బాగుండు కదా అని తెలిపారు. ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్ కార్డు ని నిమ్స్‌లో తప్ప ఎక్కడ పనిచేయడం లేదు, జర్నలిస్టుల సంక్షేమానికి వారిచ్చిన వారికి అందించిన అన్ని ఆసుపత్రిలో పనిచేసే విధంగా చేయాలని అసెంబ్లీలో కోరారు.

ఈనెల 16 నుండి కేసీఆర్ క్రికెట్ ట్రోఫీ

నవతెలంగాణ-హన్మకొండ

ఈనెల 16 నుండి 26వ తేదీ వరకు ముఖ్యమంత్రి కేసీఆర్ క్రికెట్ ట్రోఫీ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జాగతి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కార్పొరేటర్ విజయ భాస్కర్ అన్నారు. శనివారం బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 17న గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని గౌరవ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ సారధ్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే కేసీఆర్ క్రికెట్ ట్రోఫీ ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. ప్రతి డివిజన్ నుంచి రెండు లేదా మూడు టీంలకు అవకాశం ఉంటుందని విన్నర్స్ కు 75 వేలు , రన్నర్స్ 40వేలు, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కూడా ఉంటుందన్నారు. ప్రతీ టీంకు రూ.3వేలు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలని అన్నారు. కేసీఆర్ క్రికెట్ ట్రోఫి ఆర్గనైజర్స్ గా బిఆర్ఎస్వీ నాయకులు మరియు కాకతీయ క్రికెట్ అకాడమీ వారు వ్యవహరిస్తారని అన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్‌సారధ్యంలో గత మూడు సంవత్సరాలుగా ఆర్ట్స్అండ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్ ట్రోఫీ నాలుగో సీజన్ నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామని అన్నారు. క్రికెట్ టీంలు నమోదు చేసుకునేందుకై అస్లాం 7893944118, షాకిర్ 9573287096, వీరు 9963603676 గారలను సంప్రదించాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లు ఈనెల 15వ తేదీ వరకు నమోదు చేసుకోవచ్చని 16వ తేదీ నుంచి 26వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందాని తెలిపారు.విలేకరుల సమావేశంలో కాకతీయ క్రికెట్ అకాడమీ చైర్మన్ ఫారూఖ్ గారు, ఉదయ్, షాకిర్, అస్లాం, బిఆర్ఎస్వీ నాయకులు వీరేందర్, ప్రశాంత్ ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానంలో జరిగిన ఘటనపై విచారణ చేపట్టాలి



నవతెలంగాణ-ఐనవోలు

దేవస్థానంలో ఒంటిమామిడి పెళ్ళికి చెందిన ఒగ్గు పూజారి మజ్జిగ వెంకట్ నర్సు కరెంటు షాక్ తో మరణించడంపై సమగ్ర విచారణ జరిపించి దానికి బాధ్యులైన వారిపై చట్ట రిత్య చర్యలు తీసుకోవాలని ఒగ్గు జానపద కళాకారుల సంఘం జిల్లా సలహాదారులు కాడబోయిన లింగయ్య, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంగ బీరయ్య, ఓదెలు డిమాండ్ చేశారు.శనివారం ఐనవోలు మండల కేంద్రంలో మజ్జిగ వెంకట్ నర్సు మతదేహంపై పూల మాలవేసి అంతిమయాత్రలో పాల్గొనడం జరిగింది. ఈ సంఘటన పై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి దానికి బాధ్యులైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పిడుగు దయాకర్ చిన్న రాజు, యాకయ్య కే, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE AT MAHABUBABAD

O.S.NO. 06 OF 2023

Between:
Pilli Laxmi and another ...Plaintiffs
AND
1.The Tahasildar, Mahabubabad Mandal
2.To whom so ever it may concern ... Defendants

To
WHOM SO EVER IT MAY CONCERN

NOTICE

Please take notice that the above suit is filed by the plaintiffs against "Whom so ever it may concern" to declare them as the legal heirs of deceased Pilli Saraiah, S/o. Late Gopaiah. The Honourable court has posted for appearance on 01-03-2023 at 10-30 A.M. If anybody is having any objections or claims they may approach in person or though their advocate on 01-03-2023 at 10-30 A.M before the Honourable court.

// BY ORDER OF THE COURT//

A.PREMCHANDER
Advocate,
Mahabubabad Town & Dist.
Telangana State.
Date:09-02-2023 Cell:9440586192

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE AT MAHABUBABAD

O.S.NO. 12 OF 2023

Between :
Lunavath Sharada and others ... Plaintiffs
AND
To whom so ever it may concern ... Defendant

To
WHOM SO EVER IT MAY CONCERN

NOTICE

Take notice that the above suit is filed by the plaintiffs against "Whom so ever it may concern" to declare them as the legal heirs of deceased Lunavath Lakpathi, S/o. Sukya, Age. 50 years, Health department. The Honourable court has posted for appearance on 09-03-2023 at 10-30 A.M. if anybody is having any objections or claims they may approach in person or though their advocate on 09-03-2023 at 10-30 A.M before the Honourable court.

// BY ORDER OF THE COURT //

A.PREMCHANDER
Advocate,
Mahabubabad Town & Dist.
Telangana State.
Date:09-02-2023 Cell:9440586192

జర్నలిస్టుల సమస్యలపై ఢిల్లీలో ఐక్య ఉద్యమం

ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సభ్యులు బాపురావు



నవతెలంగాణ-ఎల్కతుర్తి

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలన పరిష్కారం కోసం జాతీయ స్థాయిలో అన్ని సంఘాలను కలుపుకొని ఢిల్లీలోని జంతర్ మంతర్లో ధర్నా చేద్దామని ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సభ్యులు కుడుతాడి బాపురావు సూచించారు. చత్తీస్గఢ్ రాష్ట్రంలోని రాయపూర్‌లో ఫెడరేషన్ ఆఫ్ పిటిఐ ఎంప్లాయిస్ యూనియన్, ఐఎఫ్ డబ్ల్యూజె ఆధ్వర్యంలో జరిగిన జాతీయస్థాయి ఫెడరేషన్ సమావేశానికి తెలంగాణ జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం జర్నలిస్టులకు రైల్వే రాయితీ పాసులు ఇవ్వాలని అలాగే టోల్‌గేట్ల వద్ద జర్నలిస్టుల వాహనాలకు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించాలన్నారు. అలాగే ఇండ్ల స్థలాలు పలు సమస్యలపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి డబుల్బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని మాట ఇచ్చిన అది పూర్తిగా అమలు కావడం లేదని అన్నారు. అందుకే జాతీయ స్థాయిలో ఐక్య ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అలాగే జాతీయ కౌన్సిల్ సమావేశాలను తెలంగాణలో శ్రీశైలంలో నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి పి. ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి యూసబ్, రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల స్థలాలను పరిరక్షించాలి

మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు



నవతెలంగాణ-మల్హర్‌రావు

జర్నలిస్టులకు 2013లో ఇచ్చిన ఇంటి స్థలాలను ప్రభుత్వం పరిరక్షించాలని మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు జర్నలిస్టుల తరుపున డిమాండ్ చేశారు. శనివారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారు భూపాలపల్లి జిల్లా కేంద్రములో 2013 అప్పటి ప్రభుత్వం దాదాపు 40 మంది జర్నలిస్టులకు ఇంటి స్థలాలను ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ జిల్లాల పునర్విభజన భాగంలో జిల్లా కేంద్రంలో నూతన కలెక్టర్ కార్యాలయం నిర్మిస్తున్న నేపథ్యంలో కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే రోడ్డు వేయడం ఇబ్బందిగా ఉందని కలెక్టర్ జర్నలిస్టుల ఇంటిస్థలాలను క్యాన్సల్ చేస్తున్నట్లుగా నోటీస్ ఆర్డర్ ఇవ్వడం సరికాదని ప్రశ్నించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి జర్నలిస్టుల ఇంటి స్థలాలను పరిరక్షించాలని అసెంబ్లీలో కోరారు.ఇందుకు జర్నలిస్టులు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

కోడలుపై మామ దాడి



నవతెలంగాణ-గణపురం

ఆస్తి పంపకాల వివాదంలో కోడలిపై మామ దాడి చేసిన ఘటన గణపురం మండలం ధర్మారావుపేట గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. బాధితురాలు కేశెట్టి లావణ్య కథనం మేరకు. వివరాలు ఇలా ఉన్నాయి కేశెట్టి మల్లయ్య కుమారుడు గిరిబాబుతో లావణ్యకు వివాహమై చాలా కాలమైంది. భర్త గిరిబాబు నాలుగేళ్ల క్రితం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందాడు. అనంతరం ఆస్తి పంపకాలు చేసుకున్నారు. కాగా తన వాటా కింద వచ్చిన ఎకరం పొలాన్ని దక్కించుకునేందుకు మామ మల్లయ్య తరచూ ఆమెను బెదిరిస్తున్నాడు. ఈ క్రమంలో పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ కూడా జరిగింది. కాగా, శనివారం పొలంలో మామ మల్లయ్య నాటు వేస్తున్నాడని పొలంవద్దకు లావణ్య వెళ్లింది. దీంతో కోపోద్రిక్తుడైన మామ పారతో కోడలిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. లావణ్యకు తలకుబలమైన గాయాలు కాగా 108లో ములుగు సివిల్ ఆస్పత్రికి తరలించారు.

నూతన వధువరులను ఆశీర్వదించిన పుట్ట మధు




నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో అడప లచ్చన్నకూతురు ప్రతీక్ష-సాయిదీపక్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరుల ను శనివారం ఆశీర్వదించిన మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్,జిల్లా యువనాయకులు జక్కు రాకేష్ వారి వెంట పార్టీ మండల అధ్యక్షులులింగంపల్లి శ్రీనివాసరావు సర్పంచ్ శ్రీపతిబాపు కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమత మనోహర్ టిఆర్ఎస్ నాయకులు ఆంకారి ప్రకాష్, రైతు సమితి అధ్యక్షులు బండంలక్ష్మారెడ్డి ఎంపీపీ రాణిబాయి, ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు

మహాదేవపూర్ ఉమ్మడిమండల మండలం మోదేడ్ గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి వారి నిశనివారం దర్శించుకుని ప్రత్యేక పూజాలు నిర్వహించిన మంథని నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, జిల్లా యువనాయకులు జక్కు రాకేష్ వారి వెంట మహాదేవపూర్ పలివెల మండల అధ్యక్షులులింగంపల్లి శ్రీనివాసరావు జవాజి తిరుపతిరెండు మండలాల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.శ్రీ ఆంజ నేయ స్వామి ఆశీర్వాదంతో మంథని నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని.. పాడి పంటలతో మంథని ప్రాంతం సుభిక్షంగా ఉండేలా స్వామివారి ఆశీర్వాదం ఉండాలని మంథని నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ గారు కోరుకున్నారు.

ప్రజల్లో భరోసా కల్పించడానికి పోలీసుల కవాతు



నవతెలంగాణ-మట్టెవాడ

పోలీసుల కవాతుతో ప్రజల్లో భరోసా తో పాటు, చట్ట వ్యతిరేక పనులు చేసే వారిలో భయం కలుగుతుందనీ వరంగల్ ఏసిపి బోనాల కిషన్ అన్నారు. ప్రజలకు మేము ఉన్నాం రక్షణగా అనే సందేశం అందేలా వరంగల్ డివిజన్ పరిధిలో పోలీసుల కవాతు తో ర్యాలీనీ శనివారం మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించారు. యాంటీ రాపిడ్ యాక్షన్ టీమ్ తో మహంకాళి టెంపుల్ నుండి కరీమాబాద్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు పెద్ద ఎత్తున మిలటరీ జవాన్లు కవాతు చేశారు.. సాయుధ బలగాలు యూనిఫాం లో అత్యాధునిక ఆయుధాలు ధరించి కవాతులో పాల్గొని ప్రజలను ఆకట్టుకున్నారు. కవాతు పూర్తి అయిన అనంతరం ఏసీపి మాట్లాడుతూ పోలీస్ రక్షణ వ్యవస్థ అనేది ప్రజల ధన,మాన, ప్రాణ, రక్షణ కోసమే పనిచేయడం జరుగుతుందని అన్నారు. బాధితుల పక్షాన పోలీసులు న్యాయం జరిగేలా కషి చేస్తారని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చిన పోలీసులను సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మెయిల్స్ కాలనీ స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎస్సైలు సైనికులు పాల్గొన్నారు.

పుట్ట శైలజ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రము లో ఘనంగా పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ మంథని బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గం ఇంఛార్జి, సతీమణి మంథని మున్సిపల్ చేర్ పర్సన్ పుట్ట శైలజ అక్క జన్మదిన వేడుకలు శనివారంమండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ మహాదేవ పూర్ మండల మహిళా అధ్యక్షురాలు ఒడేటి స్వప్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పుట్ట శైలజ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవ పూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్ , బి ఆర్ ఎస్ పార్టీ బి సి సెల్ అధ్యక్షులు కరెంగుల బాపు రావు, పార్టీమండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య,మహిళా నాయకులు అన్నమనేని అరుణ, కుంభం పద్మ, మెడ దేవి, సోషల్ మీడియా మండల ఇంఛార్జి దబ్బేట రవీందర్, మండల నాయకులు పోత వెంకటస్వామి, అన్నరి ప్రభాకర్, మెరుగు లక్ష్మణ్, కలికొట దేవేందర్, చకినారపు చంద్,పోత రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.







నవతెలంగాణ

3 మహబూబాబాద్, జనగామ, ములుగు, వరంగల్

ఆదివారం 12 ఫిబ్రవరి 2023





పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్ : సర్పంచ్

నవతెలంగాణ-దేవరుప్పుల



పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్య మంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని సర్పంచ్ ఈదునూరి రమాదేవి నర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన నడిదే చంద్రారెడ్డి తండ్రి సంజీవ రెడ్డి కిసీఎం సహాయనిధి నుండి విడుదలైన 1,96,000 రూపాయల చెక్కును మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, స్థానిక నాయకులతో కలిసి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తోటకూరి రేణుక కిష్టయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు లోడంగి వెంకటేశ్వర్లు,వార్డు సభ్యులు ఆకుల వెంకన్న, వరికుప్పల మల్లయ్య, నాయకులు ఆకుల మల్లయ్య, రెడ్డిరాజుల అబ్బసాయిలు, రెడ్డిరాజుల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

24 గంటలు విద్యుత్ - 'నవతెలంగాణ' కథనానికి స్పందన

నవతెలంగాణ-గార్ల

అధికారుల లోపమా? ప్రభుత్వ సరఫరా శాపమా? 24 గంటల విద్యుత్ ఉత్త మాటేనా? అనే కథనంతో ఈ నెల 8న **'నవతెలంగాణ'** పత్రికలో ప్రచురితమైన కథనానికి మండల విద్యుత్ అధికారులు స్పందించి 24 గంటల పాటు రైతులకు విద్యుత్ సరఫరా అందిస్తున్నారు.ఈ సందర్భంగా ఎఈ మహేందర్ బాబు **'నవతెలంగాణ'** ప్రతినిధితో మాట్లాడుతూ గత మూడు వారాల క్రితం సాంకేతిక లోపంతో విద్యుత్ సరఫరా 8-10 గంటలు మాత్రమే సరఫరా చేశామని రైతుల పంటలకు ఇబ్బందులు దృష్ట్యా నాలుగు రోజుల నుండి 24 గంటల పాటు విద్యుత్ సరఫరా అందిస్తున్నామని తెలిపారు. రైతు పంటల సాగునీటి ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకవెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేసిన **'నవతెలంగాణ'** పత్రికకు మండల రైతులు కతజ్ఞతలు తెలిపారు.

పంచాయతీ అభివృద్ధి పనుల్లో అవినీతి

బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎండి.యాకుబ్ పాషా

నవతెలంగాణ-మంగపేట

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలను అభివద్ధి చేయాలనే లక్ష్యంతో ఎన్ఆర్ఈజీఎస్ ఫథకం ద్వార గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణం, సీసీ డ్రైనేజీలు నిర్మించేందుకు గ్రామపంచాయతీలకు నేరుగా నిధులు మంజూరీ చేస్తుంటే మండలంలో ప్రజాప్రతినిధులు లేని కారణాన్ని ఆసరా చేసుకుని మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామసభల తీర్మాణాలు లేకుండా కమీషన్లు తీసుకోని పనులు పంచుతున్నారని బీజేపీ జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎండి.యాకుబ్ పాషా ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మండలంలోని పంచాయతీరాజ్ అధికారులు కేంద్రం నుండి వస్తున్న నిధులను ప్రభుత్వ నిభందనల మేరకు ఖర్చు చేయకుండా గ్రామ సభల ఆమోద తీర్మానం లేకుండా అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకులతో కుమ్మకై కేంద్రం నిధులు దుర్వినియోగం చేస్తున్నారని కాంట్రాక్టు పనులు చేస్తున్న వారికి బినామీలుగా వ్యవహరిస్తూ ఎన్ఆర్ఈజీఎస్ నిధులు కాజేస్తున్నారని ఆరోపించారు. గ్రామసభలు లేకుండా కొందరు నాయకులు గ్రామసభల తీర్మాణాలు లేకుండా వీడీసీలు ఎలా ఇస్తారని నిలదీశారు. మండలంలో 2021-22, 2022-23 సంవత్సరాల్లో జరిగిన ఎన్ఆర్ఈజీఎస్ అభివద్ధి పనులను ఆడిట్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకెళ్లి మండల పంచాయతీరాజ్ అధికారులపై పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో మైనారిటీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ అహ్మద్ హుస్సేన్, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షైక్ అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు.

ప్రాణాలను కాపాడిన బైక్ అంబులెన్స్

నవతెలంగాణ-తాడ్వాయి

108 బైక్ అంబులెన్స్ ప్రమాదం నుండి ప్రాణాలు కాపాడిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం కన్నాయిగూడెం నుండి గోవిందరావుపేటకు పెళ్లికి ఆటోలో వెళ్తున్న క్రమంలో తాడ్వాయి దాటి కొండపర్తి వద్దకు చేరుకోగానే ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి ఆటో అదుపు తప్పి కింద పడిపోయింది. ప్రయాణిస్తున్న దెబ్బగట్ల పుట్టయ్య కు కాలు కు తీవ్ర గాయం అయింది. నల్ల బోయిన నాగమణి కి కూడా గాయాలయ్యాయి. 108 బైక్ అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన బైక్ అంబులెన్స్ ఈఎంటి కంటే విజేందర్ సంఘటన స్థలానికి చేరుకొని రక్తస్రావం ఎక్కువ జరగకుండా ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) చేసి పెద్ద 108 వాహనానికి సమాచారం ఇవ్వగా వచ్చి ఆసుపత్రికి తరలించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడినందుకు 108 బైక్ అంబులెన్స్ ఈఎంటి విజేందర్ కు మండల ప్రజలు, అధికారులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆటో ప్రమాదం నుండి కాపాడిన బైక్ అంబులెన్స్ విజేందర్ సేవలు మరువలేనివని కొనియాడారు.

పేలిన సీలండర్...ఇల్లు దగ్ధం

రూ.3 లక్షల అస్తినష్టం - మహిళకు గాయాలు

నవతెలంగాణ-వెంకటాపురం

ఇంటికి నిప్పు అంటుకోని ఇంట్లో ఉన్న సీలండర్ పేలడంతో ఇల్లు దగ్ధం అయింది.ఇంట్లో ఉన్న సమాన్లన్నీ కాలిపోయాయి.సుమారు రూ.3 లక్షల అస్తినష్టం జరిగింది.4 గురికి స్వల్పంగా గాయాలు కాగా ఓమహిళకు తీవ్రంగా గాయాలు అయిన సంఘటన మండల పరిధిలోని బొదాపురం మండలం తానిపర్తి లో ఆదివారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం మధ్యాహ్నం సమయంలో రమేష్ ఇంట్లో నుండి పొగలు వ్యాపించాయి.పొగలు గమనించిన చుట్టుపక్కల ప్రజలు వెళ్లేసరికి మంటలు వ్యాపించాయి.మంటలు అదుపు చేస్తున్న క్రమంలో ఇంట్లో ఉన్న సీలండర్ ఒక్కసారిగా పేలిపోయింది.సీలండర్ పెంకులు చెల్లా చెదురుగా పడటం తో పక్కనేవున్న నాగమణి కి తీవ్రంగా గాయాలయ్యాయి. అదెయ్య, రాజు, వెంకటేశ్వర్లు, ప్రసాద్‌లకు స్వల్పంగా గాయపడ్డారు. నాగమణి ని ప్రయివేటు వాహనంలో వెంకటాపురం వైద్యశాలకు తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో రమేష్ కుటుంబసభ్యులు మిరప తోట పనులకు వెళ్లినట్లు తెలిపారు.ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న రూ.50,000 నగదు,11 బస్తాల బియ్యం ,నగలు ,వస్తువులతో పాటు పొలం పట్టాలు, విలువైన కాగితాలు కాలి పోయాయని బాధితుడు రమేష్ వాపోయాడు.

బీఆర్ఎస్ చేయూత..

సంఘటన ప్రాంతానికి చేరుకున్న బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గంపా రాంబాబు తక్షణమే వంట వస్తువులు,బియ్యం అంద జేశారు.

దెబ్బతిన్న లక్నవరం పర్యాటక కేంద్రం రోడ్డు

నవతెలంగాణ-గోవిందరావుపేట

నాణ్యత లోపంతో సంవత్సరంలోపే దెబ్బతిన్న రహదారి.

మండలంలోని లక్నవరం పర్యాటక కేంద్రానికి వెళ్లే పంచాయతీరాజ్ విభాగం రహదారి పూర్తిగా గోతులమయం కావడంతో పర్యాటకులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మూలం మలుపుల వద్ద బిటి రహదారి దెబ్బతిని పోవడంతో వాహనాలు అదుపుతప్పుతున్నాయని ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొంటున్నారు. ఈ విషయం స్థానిక సర్పంచ్ తో సహా ప్రజాప్రతినిధులు అనేకమార్లు పంచాయతీరాజ్ అధికారుల దష్టికి తీసుకుపోయిన ఫలితం లేకపోయింది అని తెలుపుతున్నారు. సంబంధిత గుత్తేదారు టిఆర్ఎస్ పార్టీ నాయకుల అండదండలతో ఎవరిని ఖాతరు చేయడం లేదని గ్రామస్తులు స్థానిక ప్రజా ప్రతినిధులు తెలుపుతున్నారు. అంతేకాక సదరు కాంట్రాక్టర్ పార్టీలో జిల్లా స్థాయిలో మరియు ఇతర ప్రచారంలో కూడా పాల్గొంటుండడంతో అధికారులు గుత్తేదారుతో పనులు చేయించలేకపోతున్నారని స్థానికులు వాపోతున్నారు. గత సంవత్సరం మేడారం జాతరకు ముందు సమయంలో ఎన్ హెచ్ 163 చల్వాయి క్రాస్ నుండి లక్నవరం పర్యాటక కేంద్రం వరకు రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో 148-00లక్షల వ్యయంతో కొంతమేర మరమ్మతులు మరి కొంత మేర బీటీ నూతన రహదారి నిర్మాణ పనులను నిర్మించి 24/1/2022 గిరిజన శ్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్ ప్రారంభించారు. రహదారిని ప్రారంభించిన స్వల్ప కాల వ్యవధిలోనే రహదారి దెబ్బతిన్నగా గ్రామస్తులు స్థానిక సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ముక్తకంఠంతో గొంతెత్తి ఆందోళన చేయగా తూతూ మంత్రంగా మరమ్మతులు నిర్వహించి చేతులు దులుపుకున్నారని తెలుపుతున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ సమయం ఇంకా ఉన్నందున వెంటనే మరమ్మతులు చేయించాలని లేనియెడల నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి రాష్ట్ర నలుమూలల నుండి ఖరీదైన కార్లలో వస్తున్న పర్యాటకులు ప్రమాదాలకు గురై గాయపడి చిదురుముదురు సంఘటనలు జరిగితే పర్యాటక కేంద్రానికి చెడ్డపేరు వస్తుందని గ్రామస్తులు తెలుపుతున్నారు.

పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఈ రహదారి మరమ్మతుల విషయంలో అంతగా శ్రద్ధ కనబరచడం లేదని తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు అధికార పార్టీ నాయకులు స్పందించి సంబంధిత గుత్తేదారుతో రహదారి వరమ్మత్తు పనులను పూర్తి చేయాలని ప్రమాదాలను నివారించాలని పర్యాటక కేంద్రానికి చెడు పేరు రాకుండా నియంత్రించాలని కోరుతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ధర్నాలు రాస్తారోకోలు కూడా చేస్తామని గ్రామస్తులు తెలుపుతున్నారు.

గిరిజన భూముల జోలికొస్తే సహించం

బిఎస్పీ జిల్లా అధ్యక్షులు తేజవత్ అభినాయక్

నవతెలంగాణ-మరిపెడ

గిరిజనుల భూముల జోలికొస్తే సాహించేది లేదని బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు తేజవత్ అభినాయక్ ప్రభుత్వం పై మండిపడ్డారు. శనివారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ అసెంబ్లీ మరిపెడ మండలం లోని గుర్రప్పతండాలో బిఎస్పి గ్రామస్థాయి సమావేశం గ్రామ కమిటీ అధ్యక్షులు గుగులోత్ విజయ్ నాయక్ అధ్యతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా తేజవత్ అభినాయక్ పాల్గోన్నారు. అనంతరం జరిగిన సమావేశంలొ బిఎస్పీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తేజవత్ అభినాయక్, ఐనాల పరశురాములు మాట్లాడుచు పూర్తిగా గిరిజన జిల్లాలొ గిరిజన మంత్రి, ఎమ్మెల్యేలు,జెడ్పి చైర్మన్‌లు ఉండి కూడ జిల్లా కేంద్రంలొని కలెక్టర్ కార్యాలయం సమీపంలో సబ్ స్టేషన్ నిమిత్తం గిరిజన భూములు గుంజుకొనుటకోసం అక్రమంగా ఎవరు లేని సమయంలో పేదల గిరిజన ఇండ్లు కూల్చడం అన్యాయం అని అన్నారు. ప్రభుత్వం తమ నిర్ణయాన్ని మార్చుకొనకపోతే జిల్లాలొ గిరిజనుల పక్షాన నిలబడి బిఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఇట్టి కార్యక్రమంలొ బిఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు,డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షులు బానోత్ శేఖర్ నాయక్,మరిపెడ మండల కన్వీనర్ జినక కష్ణమూర్తి,మహిళ అసెంబ్లీ నాయకురాలు దారావత్ భారతి నాయక్,బానోత్ కిరణ్, బానోత్ రాందాస్, బానోత్ ప్రవీణ్, సుదీర్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసిన కేంద్రం

సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్



ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ విమర్శించారు. శనివారం సిపిఎం మహబూబాబాద్ రూరల్ మండల పార్టీ సమావేశం చేపూరి గణేష్ అధ్యక్షతననిర్వహించారు. ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత కూలీలకు కొనుగోలు శక్తి పెరగడానికి దోహదపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు, ప్రభుత్వం పనులను పనుల డిమాండ్‌ను తగ్గించి చూపుతూ నిధుల కేటాయింపు పట్ల పక్షవాతం వహిస్తుందని ఆరోపించారు దేశవ్యాప్తంగా ఇప్పటికీ రెండు కోట్ల మంది గ్రామీణ పేదలు ఉపాధి హామీ పని కోసం దరఖాస్తులు చేసుకోగా పని డిమాండ్ లేదన్న పేరుతో దొంగ లెక్కలు చూపెడుతుందని విమర్శించారు.పనుల కేటాయింపులను తగ్గించి ఈ పథకాన్ని రూపుమాపే ఆలోచనలు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ రోజువారి ఉపాధి కూలీ గిట్టుబాటు కాక పేదలు ఉపాధి పనుల పట్ల నిరాకాష్టతో ఉంటున్నారని చేసిన పనికి నెలలతరబడి కూలి డబ్బులు అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంతేకాకుండా మెటీరియల్ కాంపోనెంట్ పెంచడం వల్ల కేటాయించిన డబ్బుల్లో ఎక్కువ భాగం కాంట్రాక్టర్లకే దక్కుతుందని వారన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం కావాలని నిర్లక్ష్యం చేస్తుందని ఎన్నో దశాబ్దాల పోరాట ఫలితంగా వచ్చిన ఈ చట్టాన్ని కాపాడుకోవడానికి మరో ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, మండల పార్టీ కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, జిల్లా నాయకులు కుర్ర మహేష్, చేపూరి గణేష్, నాగేల్లి సురేష్, ఇస్లావత్ జోగయ్య నాయక్, ధరావత్ బాలు, డి బ్రహ్మం, సుధాకర్, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

ఓర్వలేకనే రేవంత్ రెడ్డిపై విమర్శలు

హాత్ సే హాత్ జోడోయాత్రతో రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ - టీపీసీసీ సభ్యుడు లక్ష్మీనారాయణ నాయక్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



హాత్ సే హాత్ జోడోయాత్రతో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి వస్తున్న ప్రజాదరణను చూసి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శలు చేస్తున్నారని టీపీసీసీ సభ్యుడు లకావత్ లక్ష్మీనారాయణ విమర్శించారు. ఇల్లందులో రేవంత్‌రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్రకు వెళ్తున్న సందర్భంగా మండలంలోని చింత లపల్లి గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జక్కుల రాంరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఉమ్మడి జిల్లాకు ప్రాతినిత్యం వహిస్తున్న రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అవినీతి, అక్రమాలను రేవంత్ రెడ్డి బయట పెడతారనే భయంతోనే విమర్శలు చేస్తున్నారని, జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే స్థాయి వ్యక్తులు విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఎర్రబెల్లి 2009లో ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ఇప్పటివరకు 650 ఎకరాల భూమిని అక్రమంగా ఆర్జించాడని,ఆ ఆస్తులు ఎలా సంపాదించారో చెప్పాలన్నారు. తొర్రూరు మండలంలోని 200 ఎకరాల భూమి కబ్జా చేశారని, ఆ భూముల చుట్టూ రోడ్లు వేయించుకున్నారని ఆరోపించారు. డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డులో ఉన్న దేవదాయ భూమిని ఆక్రమించాలని బిఆర్ఎస్ నాయకులు ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. మంత్రి ఎర్రబెల్లి అండదండతో బిఆర్ఎస్ నాయకులు జోరుగా ఇసుక దందాలకు పాల్పడుతున్నారని, మున్సిపాలిటీ పరిధిలోని అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. నై తెలంగాణ అని చెప్పిన దయాకర్‌రావుకు మంత్రిపదవి చేపట్టే అర్హత లేదన్నారు. ధరణి పేరుతో భూములను కబ్జా చేసుకుంటున్నారని, పాలకుర్తిలో ఏ ఒక్క గిరిజనునికి ఒక్క బెడ్ రూమ్ ఇచ్చిన దాఖలాలు లేవని,రాబోయే ఎన్నికల్లో డబ్బుతో ఓటును దండుకునే ప్రయత్నాలు చేస్తున్నాడని, బిఆర్ఎస్ పతనం పాలకుర్తి నుంచి ప్రారంభమవుతుందన్నారు. దయాకర్ రావు నోటు లేకుండా ఎన్నికల్లో పోటీ చేస్తానని పాలకుర్తిలో ప్రమాణం చేసి ఎన్నికల్లో రావాలని అన్నారు. త్వరలో రేవంత్ రెడ్డి యాత్ర పాలకుర్తి నియోజకవర్గంలో ఉండబోతుందన్నారు.

రేవంత్ రెడ్డి చేపట్టిన యాత్రకు అశేషప్రజాదరణ ఉందని, ఊరూరా పార్టీ కార్యకర్తలు చైతన్యంతో ముందుకు వస్తున్నారని తెలిపారు. ఎర్రబెల్లి లాంటి ఎంతమంది నాయకులు విమర్శించిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో ఎదురు ఉండదని స్పష్టం చేశారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివద్ధిలో వెనుకబడేయాలని చూస్తున్న ఎర్రబెల్లికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు.

ఈ సమావేశంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, రాయపర్తి, దేవరుప్పుల మండలాల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, పెద్ది కష్ణమూర్తి గౌడ్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందాడి అశోక్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మేకల కుమార్,సుంచు సంతోష్, దుంపల కుమారస్వామి, దీకొండ మధు గౌడ్, కర్ర అశోక్ రెడ్డి, మొగుళ్ళ లింగన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను మోసం చేస్తున్న ప్రభుత్వం

సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

ఇందిరమ్మ ఇండ్ల మూడవ విడత లబ్దిదారులను ప్రభుత్వం మోసం చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మోక కనక రెడ్డి విమర్శించారు.శనివారం రోజున స్థానిక సిపిఎం కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం పందిళ్ళ కళ్యాణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మోకు కనక రెడ్డి మాట్లాడుతూ జనగామ పట్టణంలోగత కాంగ్రెస్ ప్రభుత్వం 2013లో అర్హులైన పేదలందరికీ ఇండ్ల పట్టాలి ఇచ్చి ఇండ్ల స్థలాలు చూపలేదన్నారు.పట్టాలు తీసుకున్న లబ్ధిదారులు సిపిఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలంలో ఇండ్లు(రేకులతో) నిర్మించుకుంటే నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లుకట్టి ఇస్తామని హామీ ఇవ్వడంతో నిర్మించుకున్న ఇండ్లను వదిలి వెళ్లారన్నారు అని తెలిపారు. మూడో విడతలో పట్టాలి ఇచ్చిన అర్హులకు కాకుండా ప్రస్తుతం మున్సిపల్ వార్డు కౌన్సిలర్ల ద్వారా ఎంపిక చేయాలని లబ్ధిదారులను మోసం చేయడమే అన్నారు. మూడో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోకుండా తిరిగి మళ్లీ వార్డుల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేస్తామని చెప్పడం సిగ్గుమాలిన చర్య అని వారు అన్నారు. గత ఐదు సంవత్సరాలకాలం నుండి జిల్లా కలెక్టర్ ఆర్ డి ఓ ఎంఆర్ఓ సంబంధిత అధికారులు ఇందిరమ్మ లబ్దిదారులను మభ్యపెట్టి చివరకు మొండి చెయ్యి చూపే ప్రమాదం ఉందని అన్నారు. మూడో విడత ఇందిరమ్మ లబ్దిదారులకు కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తి కాకముందే లబ్దిదారుల ఎంపిక ఏ విధంగా చేస్తారని వారు ప్రశ్నించారు. పేద ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేసి ఆలోచించాలి మూడో విడత లబ్దిదారులకు అప్పగించాలనిడిమాండ్ చేశారు. లేనిపక్షంలో మూడో విడత ఇందిరమ్మ లబ్దిదారుల కాకుండా వేరే వాళ్లకి ఇవ్వాలని చూస్తే మూడో విడత లబ్ధిదారుల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, ఎండి అజారుద్దీన్, బాల్నే వెంకట మల్లయ్య, కళ్యాణ లింగం, బోట్ల శ్రావణ్, చీర రజిత, ఎర్ర రజిత, మునిపట్ల జయ పాల్గొన్నారు.

13న ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-గార్ల

అడవులలో ఉన్న భూగర్భ వనరులను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసే చేసేందుకు ఆదివాసీలను అటవీ నుండి గెంటి వెయ్యడానికి కేంద్రంలో మోడీ సర్కారు కుట్ర పన్నిందని ఎఐకేయంఎస్ జిల్లా కార్యదర్శి గుగులోత్ సక్రు అన్నారు.స్థానిక ఎన్‌డి కార్యాలయంలో శనివారం జరిగిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అటవీ సంరక్షణ నియమాలు 2022 తీసుకవచ్చి అడవులను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నిందని తెలిపారు.ఈ అటవీ సంరక్షణ నియమాలను వ్యతిరేకిస్తూ ఈనెల 13న జిల్లా కేంద్రంలో ఆదివాసీ అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ప్రదర్శనలో ఆదివాసీలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కేంద్రం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల నాయ కులు ఎస్. మనోహర్ ,ఎం మాన్య ,కష్ణ ,రాములు,సిహెచ్ గణేష్ ,ఎం మంగీలాల్ ,ఉపేందర్ తదితరులు ఉన్నారు.

ఇల్లందు సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-గార్ల

పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న హాత్ సే హాత్ అభియాన్ జోడో పాదయాత్ర ఇల్లందు కు చేరుకున్న సందర్భంగా ఇల్లందు పట్టణం లో జరిగే బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పలు వాహనాల లో భారీగా తరలివెళ్ళారు.ఈ సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్ లో ప్రారంభమైన వాహనాల ర్యాలీని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు కాంగ్రెస్ జెండాను ఊపి ర్యాలీ ని ప్రారంభించారు.అనంతరం పిసిసి జనరల్ సెక్రటరి కోటూరి మానవతారాయ్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్ర స్థాయిలో ప్రజలలో కి తీసుక వెళ్లి రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పాదయాత్ర జరుగుతుందని తెలిపారు. మండలంలోని వివిధ పంచాయతీల నుండి పలు వాహనాలలో ఆ పార్టీ శ్రేణులు తరలివెళ్ళారు. ఇల్లందు తరలి వెళ్ళిన వారిలో ముల్కనూరు, సీతంపేట, గోపాలపురం ఎంపిటీసి లు మాళోత్ వెంకట్ లాల్, గుండె బోయిన నాగమణి, ధనియాకుల రాజకుమారి,ఉపాధ్యాయ సంఘం ఇల్లందు నియోజక వర్గ నాయకులు శంకర్,జి.శ్రీను, టి.కష్ణ, యం.రాము, వై.రవి, భీముడు ఉన్నారు.

బిఎస్పీ డోర్నకల్ అసెంబ్లీ నూతన అధ్యక్షులు గా బానోత్ శేఖర్ నాయక్

నవతెలంగాణ-మరిపెడ

బీఎస్పీ డోర్నకల్ అసెంబ్లీ నూతన అధ్యక్షులుగా మరిపెడ మండలం గుర్రప్పతండా గ్రామానికి చెందిన బానోత్ శేఖర్ నాయక్ ని నియమించినట్లు బిఎస్పీ జిల్లా అధ్యక్షులు తేజవత్ అభినాయక్ తెలిపారు. గత కొంతకాలం నుండి శేఖర్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న సందర్భంగా అసెంబ్లీ అధ్యక్షులుగా అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బానోత్ శేఖర్ నాయక్ మాట్లాడుతూ నాకు డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షులుగా అవకాశం కల్పించిన బిఎస్పీ జిల్లా కమిటీకి నా నియమకానికి సహాయ, సహకారాలు అందించిన మరిపెడ మండల కమిటీకి కతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు. అందరిని కలుపుకొని నియోజకవర్గం లొ పార్టీ ని బలోపేతం చేసేందుకు కషి చేస్తానని అన్నారు.

జీపీ కార్మికుల పాదయాత్ర వాల్ పోస్టర్ విడుదల

నవతెలంగాణ-కురవి

కురవి మండల కేంద్రంలో సిఐటియు అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాదయాత్ర వాల్ పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు బల్ల అప్పి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. తదనంతరం సిఐటియు కురవి మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు, కనీస వేతనం నెలకు రూ. 26,000/లుగా నిర్ణయించి జీవో నెంబర్ 60 ప్రకారం పారిశుధ్య కార్మికులకు రూ.15,600/-లు, కారోబార్, బిల్‌కలెక్టర్లకు రూ.19,500/-లు, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.22,750/-ల వేతనాలు చెల్లించాలని, యాక్ట్ 2/94ను రద్దు, పంచాయతీ సిబ్బందినందరిని పర్మినెంట్, కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల జీవో నెం.51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం కురవి మండల కార్యదర్శి తోకల రామ చంద్రయ్య, కోశాధికారి ఉపేంద్ర చారి, గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం మండల నాయకులు షేక్ మంజూరలి, వెంకన్న, నాగభూషణం, కే వెంకన్న, గుగులోత్ కష్ణ, దేవి యుగంధర్, ఇటికల రాములు గుగులోత్ మంగు, మేడి వినోద్, శ్రీను, అక్కనపల్లి పుల్లమ్మ, లింగమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్

నవతెలంగాణ-తొర్రూరు

కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలతో ఎంతో దోహదపడుతుందని తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి యు తిరుపతి అన్నారు. మహబూబాబాద్ జిల్లా కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలతో తొర్రూర్ కు చెందిన 57 క్రిమినల్ కేసులో, రెండు సివిల్ కేసులు, 34 పెట్టి కేసులు పరిష్కరించబడినయని, రెండు లక్షల ఏడు వేల 50 రూపాయలు జరిమానాల ద్వారా వచ్చాయని జడ్జ్ యు. తిరుపతి తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని గ్రామంలో వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండ యాకన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన గుండాల ఐలయ్య దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం వెంకటాపురం సేవా ట్రస్టు ద్వారా గ్రామస్తులు మరియు నా మిత్రుల సహకారంతో ఐలయ్య కుటుంబ సభ్యులకు రూ. 20వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా కొండ యాకన్న మాట్లాడుతూ గ్రామస్తులు, మిత్రుల సహకారంతో సేవా ట్రస్టు ద్వారా గత నాలుగు సంవత్సరాల నుండి గ్రామంలో ఏ నిరుపేద కుటుంబానికి ఆపద వచ్చిన ఆర్థిక సహాయం అందిస్తూ సేవా కార్యక్రమాలు జరిగిందన్నారు.గ్రామంలోని పేద ప్రజలకు సేవా ట్రస్ట్ ఎప్పుడు అండగాఉంటుందని, అదేవిధంగా గ్రామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు, బతుకమ్మ సంబరాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు కూడా చేయడం జరిగిందని, ఇకముందు కూడా గ్రామస్తులు, మిత్రుల సహకారంతో సేవా ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు గ్రామంలో చేస్తానని, మానవత్వంతో అధిక సంఖ్యలో దాతలు ముందుకు రావడం ఎంతో సంతోషదాయకమని అన్నారు. ఆర్థిక సహాయం చేసిన దాతలు అందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మారపు విజయ్,గుండాల ఇంద్ర వెంకన్న,రంజిత్,వెంకట్ నర్సు,పెద్దఐలయ్య,రామయ్య, అమరేందర్ ,పాల్గొన్నారు.

కన్స్యూమర్ సెల్ అధ్యక్షుడుగా గంట్లసతీష్

నవతెలంగాణ-తొర్రూరు

ప్రతి వ్యాపారస్తుడు వినియోగదారుడికి వస్తువులు కొన్న సమయంలో కచ్చితంగా బిల్లు ఇవ్వాలని మానవ హక్కుల న్యాయ సేవా సంఘం జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలో జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన అధ్యక్షుడు మంగళపెల్లి హుస్సేన్ డివిజన్ కన్స్యూమర్ సెల్ ప్రెసిడెంట్గా గంట్ల సతీష్ ను నియమిస్తూ ప్రకటించారు. వారికి కమిటీ సభ్యులతో కలిసి సర్టిఫికెట్ జారీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో మండలము గ్రామ కమిటీలు పూర్తిచేసి అమ్మకబుదారులు, కొనుగోలుదారులు, వ్యాపారస్తులు, ప్రజలకు, విద్యార్థులకు, వినియోగదారుల సీసీపీ ఐ చేసిన ప్రత్యేక చట్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు, ప్రతి వినియోగదారుడు కాచితంగా వస్తువు కొన్నప్పుడు బిల్లు తీసుకోవాలని, కల్తీ వస్తువులు నివారణ కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమము తెలంగాణ రాష్ట్ర ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, మహబూబాబాద్ జిల్లా సోషల్ సర్వీస్ ప్రెసిడెంట్ గారవీరస్వామి, డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ రమేష్, మండల ప్రెసిడెంటు కొండ్లె ఉమేష్, కమిటీ మెంబర్ నగేష్, డివిజన్ కమిటీ మెంబర్ బేతమల్లం రాజు సాహజ్, తదితరులు పాల్గొన్నారు.

సమాచారం అందించడం లేదని ఎంపీటీసీల వాకౌట్

నవతెలంగాణ-జఫర్‌గడ్

ప్రభుత్వ కార్యక్రమాలకు ఎంపీటీసీలకు అధికారులు సమాచారం ఇవ్వటం లేదని ఎంపీటీసీల పట్ల అధికారులు వివక్షత చూపుతున్నారని మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీటీసీలు అందరూ సభను నుంచి వాక్ అవుట్ చేయడం జరిగింది.కాంగ్రెస్ ఎంపీటీసీలకు నిధులు కేటాయించాలి.

సభ ఎదుట నిరసన వ్యక్తం కాంగ్రెస్ ఎంపీటీసీ

ఎంపీటీసీల ఎమ్మెల్సీ నిధుల నుండి వచ్చిన నిధులను కాంగ్రెస్ ఎంపీటీసీలకు నిధులు కేటాయించాలని కోరుతూ శనివారం మండల సర్వసభ్య సమావేశంలో కూనూర్ ఎంపీటీసీ సంధ్య శ్రీనివాస్, తి డుగు ఎంపీటీసీ మాదారం రజిత యాకయ్య ఎంపీటీసీ సభ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రడపాక సుదర్శన్ అధ్యక్షుడు సమావేశం జరిగింది. సభలో అధికారులు అధిక మొత్తంలో హాజరు కావడం లేదు. సర్వసభ్య సమావేశం సాదాసీ కొనసాగింది. ఉప్పుగల్ ఎంపీటీసీ కొడారి కనకయ్య ఐసిడిఎస్ శాఖకు సంబంధించిన అధికారులు ప్రభుత్వం సంబంధించిన ప్రోగ్రామ్స్ లకు సమాచారం అందించడం లేదని. ప్రభుత్వ ప్రోగ్రామ్స్ ను వారి సొంత ప్రారంభించుకుంటున్నారని సభలో ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఎంపీటీసీ ప్రతినిధులను ఏ ప్రోగ్రాంకు ప్రభుత్వ ప్రోగ్రాంకు సమాచారం అందించుటలేదని సభ నుండి వాకౌట్ చేయడం జరిగింది.

ఎంపీపీ సుదర్శన్, జడ్పిటిసి బేబీ శ్రీనివాస్ కలగజేసుకొని వాక్ అవుట్ చేసిన ఎంపీటీసీలను నచ్చచెప్పి సభకు తీసుకురావడం జరిగింది. ప్రభుత్వ ప్రోగ్రాం ఏదైనా ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. ఇలాంటి మరలపునరావతం కాకుండా అధికారులు జాగ్రత్త పడాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుదర్శన్, జెడ్పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు అందేలా పని చేయాలని సూచించారు. అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి పని చేసినప్పుడే అభివద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, వైస్ ఎంపీపీ కనకయ్య, ఎంపీడీవో శ్రీధర్ స్వామి పాల్గొన్నారు.

రజకవత్తిదారుల బడ్జెట్ ని సవరించాలి

నవతెలంగాణ-జఫర్‌గడ్

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రజక వత్తిదారుల సంక్షేమానికి తక్కువ నిధులు కేటాయింపు రూ:59 కోట్లు మాత్రమే బడ్జెట్లో నిధులు పొందుపరిచారుతెలంగాణ రజక వత్తిదాల సంఘం జిల్లా అధ్యక్షుడు మైలారం వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో. తెలంగాణ రజక వత్తుల సంఘం క్యాలెండర్ జఫర్‌గడ ఎంపిటిసి జ్యోతి రజిత యాకయ్య గార్లకు అందజేశారు ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ.ఈ బడ్జెట్ రాష్ట్ర రజక వత్తిదారుల సంక్షేమానికి ఏమూలకు కూడా సరిపోదని కావున వెంటనే ప్రభుత్వం సవరించి రజక వత్తిదారుల, సంక్షేమ, అభివద్ధి కోసం ప్రత్యేకంగా ఈ బడ్జెట్ సమావేశంలోనే నిధుల ప్రకటన చేయాలన్నారు. ఉచిత విద్యుత్ కోసం రజక ఫెడరేషన్ బడ్జెట్ నుండి కాకుండా ప్రత్యేకంగా ఇతర వర్గాలకు ఉచిత విద్యుత్ సబ్సిడీ లాగా ప్రభుత్వమే బరించాలని కోరారు. ఇటీవల అనేకజిల్లాలో విద్యుత్ ప్రమాదాలకు ఇస్త్రీ దుకాణాలు కాలిపోయి వత్తిదారులు ఆర్థికంగా తీవ్ర నష్టాలకు గురవుతున్నారు వారందరినీ ఆర్థికంగా ఆదుకోవాడానికి భీమా తరహాలో ఆర్థిక పథకం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రజక వత్తిదారుల సంక్షేమానికి వెలువడిన అన్ని రకాల జీ.వోలని తెలంగాణ ప్రభుత్వానికి అనువదించి అమలు చేయాలి, ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే రజకుల సామాజిక భద్రతకు ప్రత్యేక చట్టం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో నల్ల తీగల చిరంజీవి, మాడరాజ్ సంపత్, గుడి కందుల సమ్మయ్య, మాడరాజు సోమయ్య, నల్ల తీగల బాలయ్య, శ్రీనివాసు, మొగిలి, సాయిలు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై గౌరవం లేని వ్యక్తులు నోరును అదుపులో పెట్టుకోవాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం

సచివాలయం, ప్రగతి భవన్ భవనాలను కూల్చివేస్తామని జాతీయ పార్టీలకు చెందిన ఇద్దరు రాష్ట్ర పార్టీ ల అధ్యక్షులు రాజ్యాంగంపై గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని లింగాల ఘనపూర్ మండల వర్కింగ్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్ మండి పడ్డారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ సచివాలయాన్ని నిర్మించి దానికి బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టుకుంటే కూల్చివేస్తామని బండి సంజయ్ పేర్కొనడం సిగ్గుచేటని అన్నారు. అంబేద్కర్ అంటే గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. మరో నేత రేవంత్‌రెడ్డి ప్రగతి భవన్‌ను పేల్చివేస్తామని సైకో మాదిరిగా మాట్లాడుతున్నాడని పేర్కొన్నారు.ఇప్పటికైనా ఇద్దరు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. రాజకీయ లబ్ధి కోసం ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. నూతన సచివాలయానికి కి అంబేద్కర్ పేరు పెట్టుకుంటే బండి సంజయ్ ఓర్వలేక పోతున్నారని విమర్శించారు. అంబేద్కర్‌ను అవమానపరుస్తున్న బండి సంజయ్ దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్, రేవంత్‌రెడ్డికి మతి భ్రమించిందని, ఇద్దరినీ ఎర్రగడ్డ లో జాయిన్ చేయాలని అన్నారు. తెలంగాణలో ఒక్క సీటు కూడా గెలవలేని వైయస్సార్ టి పి అధ్యక్షురాలు షర్మిల వాడే భాష మార్చుకోవాలని స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను విమర్శించడం సరికాదని దళిత నాయకుడు అని చూడకుండా ఇష్టం వచ్చినట్లు విమర్శించడం ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి, నవాబుపేట కోదండ రామస్వామి దేవస్థానం చైర్మన్ తీగల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు ఉప్పల మధు,మండల యూత్ అధ్యక్షులు గట్టగళ్ల శ్రీహరి,సోషల్ మీడియా కన్వీనర్ గాదెపాక విష్ణు, సీనియర్ నాయకులు బొల్లంపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు

వైఎస్సార్ టీపీ బలోపేతానికి కషి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

వైఎస్సార్ టీపీ అధినేత్రి షర్మిల నాయకత్వంలో రాష్ట్రంలో వైఎస్సార్ సంక్షేమ పాలన తీసుకురావడమే తమ లక్ష్యమని పార్టీ జిల్లా నాయకులు పంజాల యాకేందర్ గౌడ్ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో వైయస్సార్ టిపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. యాకేందర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రజాప్రస్థానం పాదయాత్రను ప్రారంభించి అలుపెరగకుండా వేల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ ప్రజాసమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం పాదయాత్రను అనుమతించకుండా షర్మిలమ్మను అరెస్టు చేయించి కక్షపూరిత రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పేరుతో అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజల మనోభావాలను సీఎం కేసీఆర్ దెబ్బతీశాడని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు పంజాల సాయి, ఏర్పుల కిరణ్, ఏర్పుల సతీష్ ,సాయి చరణ్, హరీష్ , యాకేందర్, శ్రీనాథ్ వెంకన్న, శ్రీకాంత్, అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గద్దె నిర్మించారు... ట్రాన్స్‌ఫార్మర్ మార్చడం మరిచారు





నవతెలంగాణ-ధర్మసాగర్

ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎస్సీ కమిటీ హాల్ వద్ద ఉనికిచెర్ల, దేవనూరు, ధర్మసాగర్ గ్రామాల ప్రధాన కూడలిలలో మధ్యగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ అడ్డుగా ఉండడంతో ప్రయాణికులు, వాహనదారులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దానిని తొలగించాలని స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు విద్యుత్ అధికారులను దాదాపు రెండు సంవత్సరాల పూర్వమే అర్జీలు పెట్టుకోవడం జరిగింది. ఇప్పటికీ స్థానిక ఏఇ బాస్కే సుధాకర్ ట్రాన్స్ఫార్మర్ మార్చాలంటే తగిన ఖర్చులు అవుతాయని, వాటిని చెల్లిస్తే మేము మార్చడం జరుగుతుందని,పూటకో మాట చెప్పుకుంటూ కాలం వెల్లదీస్తున్నారు.ఇందుకు సంబంధించిన స్థానికులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు ఉపయోగకరమైన పనికి స్థానిక ఏఈకి వినతిపత్రం ఇవ్వగా వినతి పత్రంలో ట్రాన్స్ఫార్మర్ కు అయ్యే ఖర్చులు భరిస్తేనే అది మార్చడం జరుగుతుందని,మరీ రాయించుకోవడం వారి పనుల అలసత్వానికి నిదర్శనంగా చెప్పకనే చెప్పవచ్చు.ఈ విషయంపై ఉన్నతాధికారుల దష్టికి ప్రజలు ప్రజాప్రతినిధులు తీసుకెళ్లగా ఉన్నత విద్యుత్ అధికారులు అది ప్రజలకు ఇబ్బందిగా ఉండడంవల్ల ఎలాంటి ఖర్చులు లేకుండా ట్రాన్స్ఫార్మర్ మార్చేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. దీంతో ఏ ఈ ట్రాన్స్ఫార్మర్లు అమర్చేందుకు ఉన్నతాధికారులు చూపెట్టిన స్థలంలో గద్దెలు నిర్మించి నేటికి రెండు సంవత్సరాలు గడుస్తున్న ట్రాన్స్ఫార్మర్లు షిఫ్ట్ చేయకపోవడం వారి పనితనానికి నిలువెత్తు నిదర్శనం. నాటిన పోళ్లను సైతం తీసుకెళ్లడం చాలా విడ్డూరమని స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు విమర్శిస్తున్నారు.

విజ్ఞప్తి చేసినా పట్టించుకోని అధికారులు : కొట్టే చార్లెస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి



విద్యుత్ అధికారులకు ప్రధాన కూడళ్లలోని ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్ట్ చే యాలని 2001 నుండి వినతులు సమర్పించిన చేయడం లేదు. ట్రాన్స్ ఫార్మర్ షిఫ్టింగ్ గద్దెలు కట్టించే ముం దు ఎలాంటి పైసలు అడగలేదు. గ ద్దెలను ఏర్పాటు చేసిన తర్వాత డబ్బులు చెల్లిస్తేనే ట్రాన్స్‌ఫార్మర్‌మార్చడం జరుగుతుందని చెప్పడం సరికాదు.

స్థానిక ఏ ఈ బస్కే సుధాకర్ ను ఈ విషయాలపై వివరణ కోరగా వారు ట్రాన్స్ఫార్మర్ మార్చాలని ఒకరు, మార్చకూడదని మరికొందరు అంటున్నారని, అది ఇది చేయాలనే ఉద్దేశంతో ఆపడం జరుగుతుంది. ఇందుకు కొంచెం ప్రాబ్లం వచ్చిందని,స్థానిక నాయకులు కొందరు దీనిపై ఎస్ఈకి ఫిర్యాదు చేశారని, దీంతో దేవనూర్ లైన్ కు షిఫ్ట్ చేయాలని, ఫీల్డ్అబ్జెక్షన్ రావడం వల్ల ఆపడం జరిగింది. ఎస్టిమేషన్ వేసి పంపించడం జరిగిందని. నాకు ఇప్పటివరకు ఎలాంటి ఆదేశాలు రాలేదని వారి మాటల్లో తెలియజేశారు.

ప్రకటనలకే పరిమితమైన బీఆర్ఎస్ నాయకులు : నాయిని

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఈ రోజు హన్మకొండ జిల్లాలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 9 వ డివిజన్లో అమత టాకీస్ వద్ద కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ చేసి పాద యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల చార్జ్ షీట్ ను, మరియు రాహుల్ గాంధీ సందేశాన్ని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాల రూపంలో చేర వేయడం జరిగింది. కాలనీల్లో తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగింది.అమత టాకీస్ దగ్గర ఉన్న 20 ఫీట్ల వెడల్పు ఉన్న పెద్ద మోరికి పై కప్పు లేక జనావాసాలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మరి ముఖ్యంగా స్కూల్ పిల్లలు స్కూల్ కు వెళ్ళే క్రమమంలో మోరిలో పడే ప్రమాదం ఉందని, ఇదివరకు రెండు మూడు పర్యాయాలు ఇలా జరిగిందిందని కాలనివాసులు పేర్కొనడం జరిగింది.నాల పక్కకు జానావాసాలు ఉండటం వలన మురుగు నీరు రావడంతో పిల్లలు వద్ధులు అనారోగ్యం బారిన పడుతుతున్నరని తమ గోడును వె లి బు చ్చ డ ం జరిగింది.సైడ్ డ్రైనేజీ సరిగా లేక మురుగు కాలు వలు వ్యర్థ పదార్థాలతో నిండాయ ని మరుగు నీరు నిలిచి కాలనీ పరిసరాల్లో భరించలేని దుర్గంధం వస్తుందని అన్నారు. స్వచ్ఛ భారత్ అని ప్రచారం ఒకటే ప్రచారం చేస్తున్నారు . మేము తిరిగిన కాలనీల్లో



ఎక్కడి చెత్త అక్కేడే ఉందని పది పదిహేను రోజుల నుండి చెత్త తీసుకుపోవడం లేదని దీని వలన దుర్గంధభరితమైన వాసన వస్తుందని అన్నారు. మున్సిపల్ అధికారులకు పదే పదే ఎన్ని సార్లు చెప్పిన లాభం లేదని వాపోయారు.ఈ ఎం.ఎల్.ఏ అభివద్ధి చేయకుండా ఎందుకు ఇంత నిర్లక్ష్యం చేస్తున్నాడు? గ్రేటర్ వరంగల్ వరంగల్ కార్పొరేషన్ సమస్యలపై ఎందుకు శ్రద్ధ వహించడం లేదు. ఇన్ని సంవత్సరాలు ఎం.ఎల్.ఏ గా ఉండి ఏమి చేసారో ఒక సారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షుడు మహమ్మద్ జాఫర్, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, సంపత్, సతీష్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




స్కూటీని ఢీ కొట్టిన కారు ఇద్దరికీ తీవ్ర గాయాలు

నవతెలంగాణ దామెర

కారు స్కూటీని ఢీకొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన శనివారం రాత్రి ఊరుగొండ లో చోటుచేసుకుంది .స్థానికుల కథనం ప్రకారం దుర్గంపేట గ్రామానికి చెందిన చిల్ల సంపత్ 21. మోతే సంతోష్ తో కలిసి ఎన్ఎస్ఆర్ వద్దకు వెళుతుండగా ఊరుగొండ కెనాల్ బ్రిడ్జి వద్ద హనుమకొండ వైపు వస్తున్నటువంటి కారు వేగంగా వచ్చి స్కూటీని ఢీకొట్టగా స్కూటీపై ఉన్న చిలా సంపత్. మోతే సంతోష్ లకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు వారిని ప్రైవేటు వాహనంలో ఎంజీఎం ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించారు ఇద్దరు పరిస్థితి విషమంగా ఉందని స్థానికులు తెలిపారు.




ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం

వాల్మీకి బోయల జిల్లా ఐక్య కార్యాచరణ కమిటీ



నవతెలంగాణ-హనుమకొండ

తెలంగాణ రాష్ట్రంలోనే వాల్మీకి బోయలను గిరిజన తెగలు ఎస్టీ జాబితాలో చేర్చాలని తెలంగాణ అసెంబ్లీ సభలో ఏకగ్రీవంగా తీర్మానం ప్రవేశపెట్టినందున శనివారం హన్మకొండ బాలాసముద్రం లోని ప్రెస్ క్లబ్ లో వాల్మీకి బోయల ఉమ్మడి వరంగల్ జిల్లా ఐక్య కార్యచరణ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి బోయలను గిరిజన తెగలు ఎస్టీ జాబితాలో చేర్చాలని తెలంగాణ అసెంబ్లీ సభలో ఏకగ్రీవంగా తీర్మానం ప్రవేశపెట్టినందుకు తెలంగాణ ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన బంగారు తెలంగాణ స్వాప్నికుడు, తెలంగాణ రాష్ట్ర సీఎం చంద్రశేఖర్ రావుకి మా ఉమ్మడి వరంగల్ జిల్లా వాల్మీకి బోయ జాతి తరపున హదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. వాల్మీకి జాతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ఎల్లవేళలా ఋణపడి ఉంటుందని అన్నారు. అదేవిధంగా మాకు వెన్నంటి ఉండి మా చిరకాల వాంఛమైన పునరుద్ధరణను ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్ళి, బిల్లును ప్రవేశపెట్టుటకు సహకరించిన మహబూబ్ నగర్ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రి సత్యవతి రాథోడ్, ఎర్ర బెల్లి దయాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. మా జాతి ఆప్తులు మాకు భరోసాగా నిలచి నమ్మకంగా ఉండడని ధైర్యమందించిన మా రాష్ట్ర ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మా ఉమ్మడి వరంగల్ జిల్లా ఐక్య కార్యచరణ కమిటీ తరపున ముకుళిత హస్తములతో అభినందలు తెలియజేస్తున్నాము. అలింగే ఈ బహత్తర కార్యక్రమంలో తమవంతు సహకారమందించిన ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులు,రాష్ట్ర చీఫ్ విప్,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్,పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, నర్సం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి,వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్న పనేని నరేందర్, ఉమ్మడి మహబూబ్ నగర్ శాసన సభ్యులు బండ్ల కష్ణమోహన్ రెడ్డి,అబ్రహం లకు పేరు పేరు న హదయపూర్వక కతజ్ఞతలు తెలిపారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన సందెల విజయ్‌కుమార్



నవతెలంగాణ-కాజీపేట

టిపిసిసి అధ్యక్షులు మల్కాజ్గిరి ఎంపీ రేవంత్ రెడ్డి హాత్ సే హాట్ జూడో యాత్ర శనివారం ఖమ్మం జిల్లా ఇ ల్లందు నియోజకవర్గం చేరుకోగా మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ 47 డివిజన్ కాంటెస్ట్ కార్పోరేటర్ సందెల విజయ్ కుమార్ రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ కార్పొరేటర్ రవీందర్ యాదవ్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రంగనాథ్, పార్టీ సీని యర్ నాయకులు గుర్రపు కోటేశ్వర్, బోయిన కుమార్ యాదవ్, ధనరాజ్ఞ సాయి, కిషన్, దాస్, జావేద్, గణేష్, నరేందర్, ప్రవీణ్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.